# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
03-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 244
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, మంగళవారం, తిథి : చవితి ఉ.06.12 వరకు, నక్షత్రం: కృత్తిక, సా:06.03 వరకు, వర్జ్యం: ఉ.10.20-11.58 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.19 వరకు, రాహుకాలం: మ.03.02-04.31 వరకు





## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణలో సాధ్యం

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు

2

# కడుపు నిండ సంక్షేమం..
# కంటి నిండ అభివృద్ధి



### శిగండి రాజకీయాలకు తెర లేపిన ప్రతిపక్షాలు

వ్యారెంటీ లేని హస్తం పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మరు

60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు

24 గంటల విద్యుత్తుతో రైతుల కళ్లల్లో ఆనందం, పరిశ్రమలు అభివృద్ధి

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ ఆధ్వర్యంలో హస్తం పార్టీలో సీట్ల బేరాలు

రూ.511 కోట్ల అభివృద్ధి, సంక్షేమాలకు ప్రారంభోత్సవాలు

ప్రగతి నివేదిక సభలో ఐటి, పుర శాఖ మంత్రి కేటీఆర్

**సూర్యాపేట, అక్టోబర్ 2 (మనం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కడుపు నిండా సంక్షేమం.. కంటినిండా అభివృద్ధితో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతుందని రాష్ట్ర ఐటి, పుర శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం జిల్లా ..మిగతా 2లో





## వారి కలలను నెరవేర్చేందుకు కృషి చేద్దాం

### గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ప్రధాని మోడీ నివాళులు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 2 (మనం న్యూస్):** బాపు బోధనలు ప్రతి ఒక్కరి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉన్నాయి.. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని ..మిగతా 11లో



## బీజేపీ బిగ్ స్కెచ్

### గెలుపే లక్ష్యంగా ఆపరేషన్ తెలంగాణ

పుసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ప్రకటనతో జోష్

నేడు నిజామాబాద్‌లో మోదీ.. ఇందూరు ప్రజాగర్జన

త్వరలో కరీంనగర్, నిర్మల్‌లో సభలకు ప్రణాళిక

6న తెలంగాణకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

10న రాష్ట్రానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా

కేంద్ర మంత్రులు, జాతీయ నేతల పర్యటనలకు ప్లాన్

మోదీ పథకాలను ప్రజలకు చెప్పేలా తీసుకెళ్లేలా ఏర్పాట్లు

బీఆర్ఎస్ సర్కారుపై విమర్శల దాడి పెంచే యోచన

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టింది. నిన్న ప్రధాని పాలమూరు సభతో పార్టీ కేడర్‌లో జోష్ పెరిగింది. మహబూబ్ నగర్‌కు వచ్చిన ప్రధాన మంత్రి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీని ప్రకటించడం బాగా కలిసి వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. పీఎం ప్రకటన నిజామాబాద్, ములుగు జిల్లాల్లో జోష్ నింపింది. సోమవారం ఉదయం నుంచి ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. నిజామాబాద్‌లో ..మిగతా 11లో



## స్వర్ణ దేవాలయంలో రాహుల్ సేవ

### భక్తులకు ప్రసాదాన్ని అందించే గిన్నెలను కడిగిన రాహుల్ గాంధీ

**అమృత్‌సర్, అక్టోబర్ 2 :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పంజాబ్ అమృత్సర్లోని స్వర్ణదేవాలయాన్ని సోమవారం సందర్శించారు. సిక్కుల సంప్రదాయాల ప్రకారం తలకు బ్లూ స్కార్ఫ్ ధరించి.. స్వచ్ఛంద సేవలో పాల్గొన్నారు. ఇతర భక్తులతో కలిసి స్వర్ణ దేవాయలం ప్రాంగణంలో పాత్రలు శుభ్రం చేశారు. అనంతరం భజన బృందం సభ్యులతోపాటు కూర్చొని గుర్బానీ కీర్తనలు విన్నారు. ప్రత్యేక విమానంలో ..మిగతా 11లో

# నినాదాలు నిజమయ్యే..

నేడు సిద్దిపేటలో రైలు కూత

5వ తేదీన వేయి పడకల ఆసుపత్రి ప్రారంభం

సిద్దిపేట ఎదుగుదలకు పునాది కోమటిట్లే

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు



**సిద్దిపేట, అక్టోబర్ 2, (మనం ప్రతినిధి):** ఒకనాడు ఎన్నికలొచ్చాయంటే చాలు సిద్దిపేట జిల్లా కేంద్రం సిద్దిపేటకు రైలు, గోదావరి నీళ్లు అంటూ గోడల మీద రాతలు, ఎన్నికల నినాదాలకే పరిమితమయ్యాయని, కానీ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో అతి తక్కువ సమయంలోనే నాటి నినాదాలను నిజం చేసుకున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, పర్యాటకం, వాణిజం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి రంగంలోనూ సిద్దిపేట రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. సోమవారం కరీంనగర్ బైపాస్ రోడ్డులో వైశ్య కన్వెన్షన్ హాల్‌ను మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట నా కుటుంబమని, ఎందులో కూడా సిద్దిపేట తక్కువ ఉండొద్దన్న ఉద్దేశంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, ఫలితంగానే నేడు రాష్ట్రం యావత్తు సిద్దిపేట వైపు చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సిద్దిపేట జిల్లాను సాధించుకున్నామని, కాళేశ్వరం ప్రాజెక్టులో ..మిగతా 2లో



# కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

గ్యారెంటీ పథకాలతో బిఆర్‌ఎస్‌లో వణుకు

ఉచిత బియ్యం.. ఉచిత సిలిండర్లకు సిద్దంగా బిఆర్‌ఎస్

త్వరలోనే మేనిఫెస్టో ప్రకటిస్తాం అన్న రేవంత్ రెడ్డి



గాంధీభవన్‌లో గాంధీ జయంతి

**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** కాంగ్రెస్ జోరు ఆపడం ఎవరి తరం కాదని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. బిఆర్‌ఎస్ పని అయిపోయింది.. ఆ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థతి లేదని ఆయన చెప్పారు. ఓటమి భయంతో రైతులకు పింఛన్, ప్రజలకు ఉచిత సిలిండర్లు, సన్న బియ్యం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారని తెలిపారు. బిఆర్ ఎస్, బిజెపి పార్టీల నుంచి ..మిగతా 2లో

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్..

మైనంపల్లి చేరికతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న రాజీనామాల పర్వం

నిన్న మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, నేడు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా

వీరితో పాటు వారి అనుచరులు కూడా

తమకు జరిగిన అన్యాయంపై అధిష్టానానికి లేఖ



**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. చేరికలు, డిక్లరేషన్లతో ఎన్నికల రేసులో దూసుకుపోతున్న కాంగ్రెస్‌కు ఆ పార్టీ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ నందికంటి శ్రీధర్ షాకిచ్చారు. మైనంపల్లి చేరికతో కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఆదివారం ..మిగతా 2లో



## మహా విషాదం..

నాందేడ్ ఆస్పత్రిలో ఒకేరోజు 12మంది శిశువులు సహా 24 మంది మృతి

పాలకుల నిర్లక్ష్యంతోనే థానేలో చిన్నారుల మృత్యువాత

బాలల హక్కుల సంక్షేమ సంఘం

ఈ మరణాలు దురదృష్టకరం సీఎం ఏక్ నాథ్ షిండే

మళ్లీ అదే అజాగ్రత్త..! కఠిన చర్యలు తీసుకోండి సుప్రియా సూలే

వివరాలు.. 11లో



# ఈనెల రెండోవారంలో అభ్యర్థుల లిస్ట్

అమిత్‌షాతో కిషన్ రెడ్డి అత్యవసర భేటీ..

నేడు మళ్లీ తెలంగాణకు ప్రధాని మోడీ

అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన నేతలు..

కొన్ని నియోజక వర్గాలకు పేర్లని ఖరారు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు ఢిల్లీకి వెళ్లారు. కిషన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా అమిత్ షాతో భేటీ అయ్యారు. అమిత్ షాతో అభ్యర్థుల ఎంపిక అంశం, పార్టీలో నెలకొన్న పరిస్థితిలు, మోడీ సభపై కిషన్ రెడ్డి చర్చించినట్లు సమాచారం. మోడీ సభపై కూడా కిషన్ రెడ్డి వివరించినట్లు, తెలంగాణలో మరిన్ని మోడీ సభలు పెట్టాలని ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది. నిర్మల్, కరీంనగర్‌లలో కూడా మోడీ బహిరంగ సభలు ఉండే అవకాశం ఉంది. నిన్న రాత్రి పొద్దుపోయే వరకు సమావేశం అయిన బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలు.. అభ్యర్థుల ఎంపికపై ..మిగతా 2లో



## పీఆర్సీ ఏర్పాటు..

ఉద్యోగులకు మధ్యంతర భృతి

పీఆర్సీ కమిటీ నియమించిన తెలంగాణ ప్రభుత్వం

పీఆర్సీ నియామకంపై సీఎం కేసీఆర్‌కు టీఎన్జీవోస్ కృతజ్ఞతలు..!

**హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పే రివిజన్ కమిటీని (పీఆర్సీ) నియమించాలని నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావుకి టీఎన్జీవోస్ కేంద్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఎన్ శివశంకర్, సభ్యుడిగా రిటైర్డ్ ఐఏఎస్ బీ.రామయ్యలను నియమించడంతోపాటు ఇంటెరిం రిలీఫ్ ప్రకటించినందుకు రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మామిళ్ళ రాజేందర్, మారం జగదీశ్వర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రెండు పీఆర్సీలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే ..మిగతా 2లో

### మంచిమాట

ఆలోచించి తీసుకున్న నిర్ణయం, కష్టపడి తెచ్చుకున్న అవకాశం, ఓటమి తర్వాత వచ్చే అనుభవం, గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం ఎప్పటికీ వృథా కావు.!

శుభోదయం

# పీఆర్సీ ఏర్పాటు..

(మొదటిపేజీ తరువాయి)

ఉందని మామిళ్ళ రాజేందర్, మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. వచ్చే పీఆర్సీలో కూడా ఉద్యోగుల ఆకాంక్షల మేరకు మంచి ఫిట్మెంట్‌తో నూతన వేతన సవరణ ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులంతా ప్రభుత్వ ఆకాంక్షల మేరకు కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో సీఎం కేసీఆర్ను కలిసి మెరుగైన ఇంటరీమ్ రిలీఫ్ విడుదల చేయాలని, ఉద్యోగుల మిగతా సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతామని మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్ తెలిపారు. ఆరోగ్య కార్డులు (ఈహెచ్ఎస్), కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, డీఏ తదితర పెండింగ్ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామన్నారు. 5 శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగుల ఆకాంక్షల మేరకే మెరుగైన పీఆర్సీ ప్రకటించి, అన్ని సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్న సీఎం కేసీఆర్కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణలో సాధ్యం

హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్): మహాత్మా గాంధీ 154వ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా గాంధీకి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సోమవారం నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి గాంధీజీ అందించిన అమూల్యమైన సేవలను, చేసిన త్యాగాలను సీఎం స్మరించుకున్నారు. 'సత్యమేవ జయతే' అనే విశ్వాసం ప్రేరణగా, దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాల స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, అనంతర స్వరాష్ట్ర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి వున్నదని సీఎం తెలిపారు. వ్యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధితో, పునరుజ్జీవం చెందిన కులవృత్తులతో బలోపేతమైన గ్రామీణ ఆర్థికాభివృద్ధితో, ఆసరానందుకుంటున్నపేదల, పెద్దల చిరునవ్వులతో.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతి రూపాలుగా నిలిచాయని సీఎం అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను, కార్యాచరణను జీవన విధానంలో భాగం చేసుకొని స్వీయ నియంత్రణ, అనుసరణలతో ముందుకు సాగడమే ఆయనకు మనమనిచ్చే ఘనమైన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఈ నెల రెండో వారంలో అభ్యర్థుల లిస్ట్

(మొదటిపేజీ తరువాయి)

కసరత్తు చేసిన నేతలు.. కొన్ని నియోజక వర్గాలకు పేర్లని ఖరారు చేసినట్టు సమాచారం. నెకట్స్ జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ రెండోవారంలో తెలంగాణ అభ్యర్థుల లిస్ట్ ప్రకటన ఉంటుందని ఆయన అన్నారు. అక్టోబర్ రెండోవారంలో బీజేపీ అభ్యర్థుల మొదటి లిస్ట్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణకు గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డులను ప్రధాని ప్రకటించారని, పసుపు బోర్డ్ కోసం ఎన్నో ఏళ్లుగా రైతుల డిమాండ్ ఉందన్నారు. నేడు మోడీ మళ్ళీ తెలంగాణకు వస్తు న్నారని, నిజామాబాద్ భారీ బహిరంగ సభలో మోడీ ప్రసం గిస్తారని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ పాలమూరు సభ జరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ నెల 10న అమిత్ షా తెలంగాణకు వస్తారని, అక్టోబర్ 5, 6 తేదీల్లో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఉంటాయన్నారు కిషన్ రెడ్డి. జేపీ నడ్డా రానున్న ఎన్నికల కోసం దిశానిర్దేశం చేస్తారని అన్నారు.

## ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బిఎస్పీ అధికారంలోకి రావడం ఖాయం

### వచ్చే ఎన్నికల్లో బిసిలకు 60 నుంచి 70 స్థానాలు కేటాయిస్తాం: డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బిఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జహీరాబాద్, మహబూబ్ నగర్, దేవరకొండ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తమ పార్టీలకు రాజీనామా చేసి 2500 మందికి పైగా ఆపార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కుటుంబ పాలన చేసే పార్టీలకు చరమగీతం పాడాలని ప్రజలను కోరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన గోపీని పార్టీ నుంచి బలవంతంగా బయటకు గెంటివేశారని మండిపడ్డారు. సూర్యాపేటలో వట్టే జానయ్యను చంపేందుకు మంత్రి జగదీశ్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సూర్యాపేటలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. వట్టే జానయ్య సతీమణి రేణుకను సూర్యాపేటలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ మద్దతు లేకుండా తెలంగాణలో ఏ పార్టీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని జోస్యం చెప్పారు. కాన్షీరాం స్ఫూర్తితో తమ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావాలని, అందుకోసం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వాడ వాడల బహుజనవాదాన్ని వినిపించాలని కోరారు.

# కడుపు నిండ సంక్షేమం.. కంటి నిండ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలోని ఐటి హబ్, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌తో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ కు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల మీదుగా బిఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఒపెన్ టాప్ వాహనంపై దారిపోడువున మహిళల కోలాటం, డబ్బు కళాకారుల నృత్యాల నడుమ ప్రజలకు అభి వాదం చేస్తు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ప్రగతి నివేదన సభకు చేరుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాను ఊహించని రితీలో నిధులను కోట్లాడి తీసుకుని వచ్చి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడా రు. 2001 నుండి కేసిఆర్‌కు కుడి భుజంలా ఉంటు ఉద్యమంలో ఏమి ఆశించకుండా నిత్యం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సారధి సిఎం కేసిఆర్ వెంట నడిచిన వ్యక్తి జగదీష్‌రెడ్డి అని గుర్తు చేశారు. స్వరాష్ట్రం సిద్దించాక కొట్లాడి జిల్లాగా పేటను ఏర్పాటు చేసుకుని వేల కోట్ల రూపాలయాలతో అభివృద్ధిని చేశారని, ఇప్పుడు కూడా రూ.511 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు నాంది పలికామని, దీనిని జీర్ణించుకోలేకే ప్రతి పక్ష పార్టీలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించా రు. 60 కాంగ్రెస్ పాలనలో ప్రజలు హరిగోస పడ్డారని, నాడు ఏ నాయకుడు ప్రజల కష్టాలను పట్టించుకున్న పాపన పోలేదని, కేవలం 9 ఏళ్లలో సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర రూపురేఖలనే మార్చి వేశా రని, కాళేశ్వర జలాలతో జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగిందని, ఇంటింటికి త్రాగునీటిని అందించిన ప్రభుత్వం మాదని, కాంగ్రెస్ హయంలో కనీ సం 6 గంటలు కూడా సరిగా కరెంట్‌ను ఇవ్వలేదని నేడు రాష్ట్రంలో 24 గం.ల విద్యుత్ అందిస్తున్నామని దీంతో అటు రైతులతో పాటు, పరిశ్ర



మలకు పెట్టుబడ కేంద్రాలుగా తెలంగాణలోని అన్ని ప్రాంతాలు నిలిచా యన్నారు. అంతే కాకుండా పేద బడుగుబలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్రం లో 70లక్షల మంది రైతులకు రైతుబంధు ద్వారా రూ.73వేల కోట్లను అందిస్తున్నామని, 46లక్షల మందికి పెన్షన్లు అందిస్తు ఇంటికి పెద్ద కొడు కులా సిఎం ఉన్నారని, కనీసం రూ.200 పింఛన్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇప్పుడేమో రూ.4వేలు ఇస్తామంటు మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని, హస్తం పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకా లు వ్యారెంటీ లేకుండా పోతాయని, ఎందుకంటే కాంగ్రెస్‌కు రాష్ట్రంలో గ్యారెంటీ తీరిందని, ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనఅని విమర్శించే ప్రతి పక్షాలకు నేను చెప్పే సమాధానం రాణి రుద్రమ ఆలయాలు, కాక తీయుల నిర్మాణాలకు పునర్వైభవం, కోమరంబీమ్, భాగ్యరెడ్డివర్మ, సర్ధార్ పాపన్న, మహత్మగాంధీ తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వారందరి వారసత్వమే కేసీఆర్ 4కోట్ల ప్రజలకు కుటుంబ పెద్ద అని వాఖ్యానించారు. ఎందరో ఒడ్డుపోడుగు ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇక్క డి నుండి ఎన్నో పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని సవాలు విసిరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఓటుకు నోటు కేసులో అడ్డంగా బుక్కైన నాయకుడు రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడు కావడం ఆ పార్టీ దౌర్భగ్యమన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో సీటు దక్కాలంటే కోట్ల రూపాయలు ముట్టజెప్పేందుకు బేరసారాలకు ఆ నాయకుడు తెరలేపాడని, ఇలాంటి వారు రాష్ట్రాన్ని అధం పాతానికి తీసుకువెళాడని దీనిని గమనించి ప్రజలు మోసపోకుండా అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి జగదీష్‌రెడ్డిని రెండు పర్యాయాలు స్వల్ప మేజారీటీలో గెలిపించిన ఈ సారి మాత్రం 50వేల మేజారీటి తగ్గకుండా విజయాన్ని ప్రజలు అందించాలని పిలు పునిచ్చారు. దళిత బంధుపై కమీషన్లు తీసుకుంటున్నారనే ప్రతి పక్షాల ఆరోపణలకు ఒక్కటే సమాధానమని సూర్యాపేట జిల్లా కేంద్రంలో 18 మంది రోడ్డుపై చెప్పులు కుట్టుకునే దళిత కుటుంబాలకు దళిత బంధు అందించిన గొప్ప మానవత వాధి జగదీష్‌రెడ్డి అని, దీనికి నిరదర్శనమే ఆయనకు ప్రజలపై ఉన్న అభిమానాన్నితెలియజేస్తుందని పేర్కోన్నారు. అనంతరం డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, శాసన సభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిషోర్‌కూ మార్, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక, గ్రంథాలయాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు నద్యాల దయాకర్‌రెడ్డి, గండూరి ప్రకా శ్, గుర్రం సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్‌లు, వివిధ మండలాల జడ్పీటిసిలు, ఎంపిపిలు, తదితరులు పాల్గోన్నారు.

## నినాదాలు నిజమయ్యే..

(మొదటిపేజీ తరువాయి)

గోదావరి నీళ్లు తెచ్చుకున్నా మని, ఇక వాణిజ్య రంగానికి అ త్యంత ఊతమిచ్చే రైలు కూడా వచ్చిందని, రేపటి రోజున అధికారి కంగా షటిల్ ట్రైన్ ప్రారంభించుకోబోతున్నందున సంతోషంగా ఉంద న్నారు. వ్యాపార వాణిజ్య రంగాల్లో సిద్దిపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం మెరుగుపడాలని, ముఖ్యంగా రైలుంటే ముడి సరుకులను తెచ్చుకునేందుకు వ్యయం తక్కువయ్యే అవకాశం ఉంటుందని, రాబోయే రోజుల్లో సిద్దిపేట మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ నాడు కేంద్ర మంత్రిగా సిద్దిపేటకు రైలును తీసుకువచ్చేందుకు అనుమతులు తీసుకువస్తే నేడు ముఖ్యమంత్రి అయ్యాక శరవేగంగా సిద్దిపేటకు రైలు చుక్ చుక్ అంటూ వ చ్చిందన్నారు. పేదవారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సిద్దిపేటలో ఈనెల 5వ తేదీన వేయి పడకల ఆసుపత్రిని ప్రారంభించుకోబోతున్నామని, గుండె సంబంధ మైన, కిడ్నీ వ్యాధి, కీమోథెరపీ వంటి వాటికి సైతం ఆధునిక పద్ధతు ల్లో స్థానికంగానే వైద్య సేవలు అందుతాయన్నారు. కొద్ది రోజుల్లోనే రంగనాయక సాగర్ బెస్ట్ టూరిజం స్పాట్‌గా రూపుదిద్దుకోబోతుందని, ది బెస్ట్ డెస్టినేషన్ సెంటర్గా రంగనాయక సాగర్ మారబోతుందన్నారు. సిద్దిపేట నేడు ఈ స్థాయికి అభివృద్ధి చెందిందంటే పునాది వేసింది మాత్రం స్థానిక వైశ్యులే అన్నారు. కేవలం వ్యాపారం పైన మాత్రమే దృష్టి పెట్టకుండా సామాజిక సేవా కార్యక్రమాలు, దైవ కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం కావడం మూలంగానే సిద్దిపేట నేడు ఈ ఖ్యాతిని పొందిందన్నారు. హనుమాన్ మాలాధారులకు బిక్ష కార్యక్ర మాన్ని, అయ్యప్ప మాలధారులకు బిక్షను మొదలుపెట్టింది సిద్దిపేట వైశ్యులేనని, కేదర్‌నాథ్, బద్రినాథ్‌లలో మన ఆహారాన్నే అందిస్తున్నా రని, రాబోయే రోజుల్లో అయోధ్యలోనూ మన ఆహారాన్ని ఉచితంగా భక్తులకు అందించేందుకు వైశ్యులు చేస్తున్న కృషి గొప్పదన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వైశ్యులకు వ్యాపారం చేసుకోవడంలో మరింత సౌలత్ కల్పించామని, ఒకనాటి మామూళ్లు, వేధింపులు బంద్ అయ్యాయన్నారు. రూ.7 కోట్లతో అభివృద్ధి చేసిన కన్వెన్షన్ హాల్‌కు మిగులు పనుల నిమిత్తం మరో రూ.2.50 కోట్లు అవసరం కానున్నాయని, చేయి తిరగగానే వాటిని కూడా సమకూర్చు తామన్నారు. నిజామాబాద్ శాసనసభ్యులు గణేష్ బిగాల మాట్లాడు తూ వైశ్యుల గౌరవాన్ని పెంచిన సర్కారు బిఆర్ఎస్ సర్కార్ అన్నారు. ఒకరికి డబ్బులు సంపాదించడంలో కిక్కు ఉంటుందని, మరికొంత మందికి పదవులు పొందడంలో కిక్కు ఉంటుందని, కానీ హరీష్‌రావు కు మాత్రం ప్రజలకు సేవ చేస్తే వారి ఆనందంలో భాగం పంచుకోవ డంతోనే కిక్కును పొందుతారన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందిస్తూ వెనువెంటనే పరిష్కార మార్గాన్ని వెతికే గొప్ప నాయకుడు హరీష్‌రావు అంటూ కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో హరీష్‌రావు మెజార్టీ ఒక రికార్డు కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్, మాజీ టూరిజం ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్, మున్సి పల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రం, వైశ్య ప్రతినిధులు మురంశెట్టి రాములు, నందిని శ్రీనివాస్, అనిల్ శ్రీను, కొమురవెల్లి అంజయ్య, ఐత రత్నాకర్, సోమ శ్రీకాంత్, కొమురవెల్లి చందు, పుల్లూరి శివకుమార్, కుర్తివాడ లక్ష్మణ్, పోశెట్టి శ్రీకాంత్, కాసనగొట్టు స్వప్న, గట్టు అపర్ణ, చీకోటి మధుసూదన్, జిల్లా శ్రీనివాస్, మాంకాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్..

(మొదటిపేజీ తరువాయి)

మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కె.తిరుపతి రెడ్డి రాజీనామా చేయ గా సోమవారం మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ రాజీనామా చేయడం గమనార్హం. వీరితో పాటు మరికొందరు వారి అనుచరులు సోమవారం తమ రాజీనామాలను టిపిసిసితో పాటు అధిష్టానానికి పంపించారు. మొదటినుంచి మైనంపల్లి చేరికను ఆయా జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు వ్యతిరేకిస్తుండగా అధిష్టానం మాత్రం మైనంపల్లిని పార్టీలో చేర్చుకోవడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో పాటు ఉదయ్పూర్ డిక్లరేషన్కు వ్యతిరేకంగా మైనంపల్లికి రెండు సీట్లు ఇస్తామని పేర్కొనడంతో ఈ రెండు జిల్లాల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను మొదటినుంచి టార్గెట్ చేసిన మైనంపల్లి తమపై అక్రమ కేసులను బనాయించి ఇబ్బందులు పెట్టారని, అలాంటి వ్యక్తిని పార్టీలో తీసుకోవడంతో పాటు రెండు సీట్లు ఇస్తామని అధిష్టానం హామీ ఇవ్వడంపై కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ రాజీనామాలను అధిష్టానానికి పంపిస్తున్నారు.

### బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మనుగడ లేదు:నందికంటి శ్రీధర్

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీకి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షుడు, మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నందికంటి శ్రీధర్ సోమ వారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఏఐసిసి అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గేకు ఆయన పంపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ ఖర్గేకు పంపించిన లేఖలో తనకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించా రు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని, రాహుల్ గాంధీ ఉదయపూర్ డిక్లరేషన్లో ఒక్క ఇంటికి ఒక్కటే టికెట్ ఇస్తామని చెప్పారని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం మైనంపల్లి హనుమంత రావుకు మల్కాజగిరి సీటుతో పాటు ఆయన కుమారుడికి మెదక్ సీట్ ఎలా ఇస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మనుగడ లేదని, మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వ్యక్తికి టికెట్ ఇస్తారా అని ఆయన ఈ లేఖలో ప్రస్తావించారు. సోమవా రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన పంపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ ఖర్గేకు పంపించిన లేఖలో తనకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించా రు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని, రాహుల్ గాంధీ ఉదయపూర్ డిక్లరేషన్లో ఒక్క ఇంటికి ఒక్కటే టికెట్ ఇస్తామని చెప్పారని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం మైనంపల్లి హనుమంత రావుకు మల్కాజగిరి సీటుతో పాటు ఆయన కుమారుడికి మెదక్ సీట్ ఎలా ఇస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మనుగడ లేదని, మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వ్యక్తికి టికెట్ ఇస్తారా అని ఆయన ఈ లేఖలో ప్రస్తావించారు.

### వెయ్యిమంది కార్యకర్తలతో రహస్య భేటీ

నందికంటి శ్రీధర్ సోమవారం మౌలాలి క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో వెయ్యి మంది పైగా ముఖ్య కార్యకర్తలతో రహస్యంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీని తల్లిలా భావించానని, కానీ, ఆ తల్లే నన్ను మోసం చేసిందని నందికంటి శ్రీధర్ కంటతడి పెట్టుకున్నట్టుగా తెలిసింది. 1994 నుంచి పార్టీ కోసం కష్టపడుతున్నా తనకు గుర్తింపు లేదని, ఈసారి టికెట్ల కేటాయింపు వ్యవహారంలో బిసిలకు ప్రాధాన్య త దక్కడం లేదని కూడా ఆయన అనుచరులతో ఆవేదన వ్యక్తం చేసినట్టుగా తెలిసింది. గత ఎన్నికల్లో అవకాశం దక్కని వారికి లేదా పోటీ చేసిన బిసి కమ్యూనిటీ నాయకులకు అవకాశం ఇస్తామని పార్టీ హామీ ఇచ్చిందని ప్రస్తుతం ఆ హామీని పార్టీ విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టుగా సమాచారం. అందుకే డిసిసి అధ్యక్ష పద వికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని అనుచరులతో పేర్కొన్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించినట్టుగా సమాచారం. తామంతా నీవెంటే ఉంటామని శ్రీధర్ అనుచరులు ఆయన్ను ఓదార్చినట్టుగా తెలిసింది.







పటాన్‌చెరుకు చెందిన ఏక్తా 86 సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆ సంస్థ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.
- హైదరాబాద్, అక్టోబర్ 2, మనం న్యూస్



సోమవారం పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మనం తెలుగు దినపత్రిక ఎడిటర్ రమేష్ కుమార్.
- హైదరాబాద్, అక్టోబర్ 2, మనం న్యూస్

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

(మొదటిపేజీ తరువాయి)

కొంతమంది ముఖ్య నేతలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రేవంత్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమని, ఆ పార్టీకి 25 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. సర్వేల్లో ఓసిల కంటే బిసిలకు 2 శాతం తక్కువ ఉన్నా బిసిలకే టికెట్లు ఇస్తామని చెప్పారు. బిసిలకు బిఆర్ఎస్ ఇచ్చిన సీట్ల కంటే ఎక్కువే ఇస్తామని మరోసారి రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి గులాబీ బాస్, సీఎం కేసీఆర్ ముందుంటే.. ఒక్క అభ్యర్థులను పక్కనెట్టి మిని మేనిఫెస్టో, గ్యారంటీ స్కీములను ప్రకటించి జనాల్లోకి దూసుకెళ్తోంది కాంగ్రెస్. ఇక బీజేపీ అయితే.. కేంద్రం నుంచి కమలనాథులను తీసుకొచ్చి మరీ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించే యత్నం చేస్తూ వస్తోంది. దీంతో.. అధికార పార్టీకి దిక్కుతోచని పరిస్థితి అయ్యింది. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీముల ప్రకటన తర్వాత బిఆర్ఎస్ అడ్రస్ కనిపించకుండా పోయిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని 25 సీట్లు దాటనివ్వం. ఈ నెలలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుంది. మేనిఫెస్టోలో మరిన్ని ఆయుధాలు బయటపెడతాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్ళు మళ్ళీ మేనిఫెస్టో అనడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏం చెప్పినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. చేరికలు కంటిన్యూగా కొనసాగుతాయి. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం ఎవరితరం కాదు. అధికారం కోల్పోతామని కేటీఆర్, హరీష్ రావు భయపడి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు రెడీ అయ్యాయి.. ఏఐసీసీ ఆమోదం తెలపగానే ప్రకటిస్తాం. కేసీఆర్ మానస పత్రికల్లో రోజూ నా వార్తలు వేస్తున్నారు. దాన్ని బట్టి నన్ను వాళ్ళు ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌లో బీసీ ఆశావాహుల కోసం పీసీసీ చీఫ్‌గా నేను కొట్లాడుతాను. సర్వేలో ఓసి, బీసీకి సమాన రిజల్ట్ వస్తే బీసీకే టిక్కెట్ ఇస్తాం. తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీసీలు అడగడంలో తప్పులేదు. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన సీట్ల కంటే మేం ఎక్కువ ఇస్తాం' అని రేవంత్ రెడ్డి ప్రకటనే చేశారు. ప్పటికే ఆరు గ్యారెంటీ స్కీములు, వర్గాల వారిగా డిక్లరేషన్లు, మిని మేనిఫెస్టో ప్రకటించిన కాంగ్రెస్.. త్వరలోనే మరో అదిరిపోయే మేనిఫెస్టోతో రాబోతోందని రేవంత్ స్పష్టం చేశారు. ఇంకా అసలు సిసలైన సినిమా ముందున్నది అనే రేవంత్ చెప్పారు. ఇప్పటి వరకూ ఒకలెక్క.. ఇకపై ఒక లెక్క అంటూ బీఆర్ఎస్‌కు అవాక్కయ్యేలా మేనిఫెస్టో, చేరికలు, టికెట్లు, సీట్ల గురించి రేవంత్ ప్రకటనలు చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములతోనే లాక్కోలేక.. పీక్కోలేక.. తర్జన భర్జన పడుతున్న బీఆర్ఎస్.. పథకాలు ప్రకటిస్తుందని మండిపడ్డారు.



### గాంధీభవన్‌లో గాంధీ జయంతి

దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని జరుపుకుంటున్నారు. గాంధీ 154వ జయంతి సందర్భంగా గాంధీభవన్లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి. అంతేకాకుండా మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా నివాళులు అర్పించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ : తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బర్రెంకల లక్ష్మి మరణ వార్త తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్ మృతురాలి కుటుంబానికి రూ. 3 వేల ఆర్థిక సాయం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు సింధు మహేష్, వార్డు మెంబర్ బి. మురళి, యూత్ అధ్యక్షులు జి. రమేష్, బీజేపిపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్కి వెంకటయ్యను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ : రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా నియామకమైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బక్కి వెంకటయ్యను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో ఎంతో అనుభవం కలిగిన బక్కి వెంకటయ్యకు అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గోవర్ధనగిరి సర్పంచ్ తోయేటి ఎల్లం, మాజీ ఏఎంసి చైర్మన్ బక్కి కనకయ్య, నాయకులు పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గొడుగు ఐలయ్య, దుబ్బాక కనకయ్య, సుతారి రాములు, పాత్కుల బాలేష్, మంతూరు రమేష్, మంగలి యాదగిరి, మంగ యాదగిరి, సుతారి రాంబాబు, పులిగారి గణేష్, కల్లెపు నరేష్‌కుమార్, జీడిపల్లి స్వామి పాల్గొన్నారు.

## అంగన్‌వాడి, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ



తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్న అంగన్‌వాడి ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. తొగుట మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడి, ఆశా వర్కర్లలకు శ్రీనివాస్‌రెడ్డి మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. 22 రోజులుగా అంగన్‌వాడీలు, 8 రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, ప్రభుత్వం సూచించే ప్రతి పనిని చేస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులతో చర్చలు జరపకుండా తాత్సారం చేయడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడి, ఆశా వర్కర్ల సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, నాయకులుమహిపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి, కిసాన్‌సెల్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

- గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల వినతి... నల్ల బ్యాడ్జీలతో నిరసన



కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ : కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా జర్నలిస్టులు మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం' పేరుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ జర్నలిస్టులకు కేంద్రం రైల్వే పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్‌ల సాధనకు గాంధీ జంయతి సందర్భంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మాంకాల నగేష్, తాళ్లపల్లి రాజు గౌడ్, కాపర్తి మల్లికార్జున్, కొయ్యడ నరేష్, అంబడ్పల్లి నాగరాజు, రవిందర్‌రెడ్డి, ముత్యం విజయకుమార్ గౌడ్, జైన నరేష్, చింతల గణేష్, వెంకి, కనకయ్య, అంబరపల్లి ఈశ్వర్, సిల్వర్ నవీన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగారెడ్డి సేవలు మరువలేనివి

- గన్ను, పెన్నుతో పోరాటం చేసిన మహానాయకుడు
- అరచేతిలో వైకుంఠం చూపుతున్న రఘునందన్‌రావు
- దుబ్బాక డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద దివంగత నేత రామలింగారెడ్డి విగ్రహ ఏర్పాటు
- ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి







దుబ్బాక టౌన్, అక్టోబర్ 02, మనం న్యూస్: తెలంగాణ ఉద్యమంలో దుబ్బాక ప్రజలకు సారథిగా నిలిచి దుబ్బాకలో స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసిపడేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, స్వరాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసుకున్న మహానాయకుడు దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రామలింగారెడ్డి ప్రజా నాయకుడిగాటీఆర్ఎస్ పార్టీకి, దుబ్బాక ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. దుబ్బాక పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత, మాజీ దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహాన్ని సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత, తనయుడు సతీష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులతోపాటు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీష్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు సోలిపేట రామలింగారెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుం చేసుకున్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన నాయకుడు లింగన్న విగ్రహాన్ని తన చేతులతో ఆవిష్కరించాల్సి వస్తుందని ఏనాడూ అనుకోలేదని, ఇది తనను ఎంతగానో బాధిస్తుందని కాసింత ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగారెడ్డి అంటేనే వైవిధ్యాల సమ్మేళనం అని, వామపక్ష భావజాలం, జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పెన్ను, గన్నుతోపోరాటం చేసిన వ్యక్తిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని దుబ్బాక నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలుపుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో నేను రామలింగారెడ్డి జోడెడ్లుగా కలిసి పని చేశామని, మానుకోట, మనోహరాబాద్ రైల్వే రోకో, హైదరాబాద్ ఇందిరా పార్కుల వద్ద కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేసినట్లు నాటి జ్ఞాపకాలను ఆయన నెమరువేసుకున్నారు. నాడు దుబ్బాక అభివృద్ధికి రామలింగారెడ్డి స్వయంగా ప్రారంభించిన పనులను నేటి ఎమ్మెల్యే రఘునందన్‌రావు రిబ్బన్ కట్ చేస్తున్నాడు తప్ప కొత్తగా ఆయన దుబ్బాకకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా దుబ్బాక ప్రజలకు రఘునందన్‌రావు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో రఘునందన్‌రావు మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని, తిరిగి దుబ్బాక అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈసారి రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని, కావున దుబ్బాక ప్రజలంతా బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని తిరిగి దుబ్బాకను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని, దుబ్బాక అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయసహకారాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా సోలిపేట కుటుంబానికి సైతం తాను అండగా ఉంటానని, వారి కుటుంబాన్ని రాజకీయంగా నిలబెడుతానన్నారు. అనంతరం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సోలిపేట రామలింగారెడ్డి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసమే అనుక్షణం పరితపించే వాడన్నారు. రామలింగారెడ్డి మరణం చాలా బాధాకరమని, నేడు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి రామలింగారెడ్డి మరణానంతరం ముందుకు సాగలేదని, అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. దుబ్బాక ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా తానుంటానని, ప్రతి సమస్యను మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు బీజేపీ చేసిందేమిటి

- ఓట్ల కోసమే బీజేపీ ప్రకటనలు
- పసుపు బోర్డు పై రెండో సారి హామీ
- కాంగ్రెస్ నెరవేర్చని హామీలుంటే చర్చకు సిద్ధం
- బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం
- బీజేపీ నాయకులు డి.ఎన్.ఏ.పరీక్ష చేసుకోవాలి
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్, అక్టోబర్ 02, (మనం న్యూస్) : గత తొమ్మిదేండ్లలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేసిందో చెప్పాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేసారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ వేదికలు వేరైనప్పటికి బీజేపీ, బీఆర్ఎస్ టార్గెట్ కాంగ్రెస్ పార్టీపైనే ఉందని ఆయన మండిపడ్డారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు పై మోడీ చేసిన ప్రకటన ఎన్నికల స్టంట్ అన్నారు. తెలంగాణ ఏర్పాటును తప్పు పట్టిన నరేంద్ర మోడీకి మద్దతిస్తున్న తెలంగాణ బీజేపీ నాయకులు డిఎన్ఏ పరీక్షలు చేపించుకోవాలన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుపై తొమ్మిది సంవత్సరాల తర్వాత ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రకటన పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ విభజన హామీ అయిన తెలంగాణ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో స్థలం మీరివ్వలేదని ఒకరంటే, అనుమతి మీరివ్వలేదని పరస్పర విమర్శలు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సభను తలపించే విధంగా ఏర్పాటు చేసిన సభలో ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు పై ప్రకటన చేసారన్నారు. రెండు పార్టీలు మళ్లీ అధికారంలోకి రావని తెలిసే ఎన్నికల ముందు ప్రకటనలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. విభజన హామీలు నెరవేర్చలేని మోడీ తెలుగులో రెండు ముక్కలు మాట్లాడి ఈ తెలంగాణకు ఏదో చేసినట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణను అవమానపరిచే విధంగా మాట్లాడిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, పార్టీని తెలంగాణ రక్తమున్న ఏ పౌరుడు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో బీజేపీ నాయకులమని చెప్పుకునే వారు బీజేపీ నాయకులు వారు నిజమైన తెలంగాణ పౌరులు కాదా అన్నారు. లేదంటే డిఎన్ఏ పరీక్ష చేపించుకోవాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి వచ్చినపుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ ఆయనను కలిసి అడగవలసి ఉంటుందన్నారు. 2004 నుండి 2014 తెలంగాణ ఏర్పాటు ప్రకటన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చి నెరవేర్చని హామీ ఏదైనా ఉందా అనే విషయం పై మంత్రి కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరారు. డబుల్ బెడ్‌రూమ్ హామీ ఏమైందని కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూమి, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగంలాంటి అనేక గ్యారంటీ లేని హామీలు ఇచ్చింది మీరు, గ్యారెంటీగా ఇచ్చిన హామీలను అమలు చేసింది మేము అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలో ఈర్ష్య మొదలైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, గతంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించడంతో పాటు బిజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను గడప గడపకు వెళ్లి మా కార్యకర్తలు వివరిస్తారన్నారు. ఏఐసిసి ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాలకు సంబంధించి హైదరాబాదులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రచార ప్రక్రియ పటిష్టంగా కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు పున్న సది, దూలం శ్రీనివాస్‌గౌడ్, వెన్న రాజు, భీక్య, ఎం.డీ.హసన్, కుమార్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# గాంధీ చరిత్రను వక్రీకరిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు

- గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరు
- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్, అక్టోబర్ 02, (మనం న్యూస్) : మహాత్మా గాంధీ చరిత్రను వక్రీకరిస్తే భవిష్యత్తులో వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలకు పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ దేశానికి వాళ్లే స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చినట్లుగా చరిత్రను వక్రీకరించి మహాత్మా గాంధీ చేసిన త్యాగాన్ని కనుమరుగు చేసే విధంగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 70 సంవత్సరాల ఆజాదీకా ఉత్సవాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ, నెహ్రు చరిత్ర లేకుండా స్వాతంత్ర్యం ఉందా అన్నారు. రాజకీయ వైశ్యామ్యాలతో గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో మీ పేరు ఉచ్చరించే వారు కూడా ఉండరనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఘనంగా జరుపుకుంటున్న మహాత్మా గాంధీ జయంతి రోజును తప్పుదోవ పట్టించడానికి కొత్త అంశాలను తెరమీదకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా గాంధీ చరిత్రను, గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు పున్న సది, దూలం శ్రీనివాస్‌గౌడ్, వెన్న రాజు, భీక్య, ఎం.డీ.హసన్, కుమార్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్

తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్: జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని ఇండియా జర్నలిస్టు యూనియన్, టియుడబ్ల్యూజేఏ సిద్దిపేట జిల్లా శాఖ ఆదేశాల మేరకు సేవ్ జర్నలిజం నిరసన కార్యక్రమంలో భాగంగా తొగుట మండల జర్నలిస్టులు సోమవారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు నాన్చుడు ధాటరణి అవలంభిస్తున్నాయని మండిపడ్డారు. ఒక వైపు తాము చేస్తున్న సంస్థల యజమాన్యాల నుండి, సమాజంలోని కొన్ని వర్గాల శక్తుల నుండి అనేక ఒత్తిడిని ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు కూడా సమాజంలో ఒక భాగమనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. పని చేసే సంస్థల యాజమాన్యాలు కనీస వేతనాలు కూడా ఇవ్వకపోవడం వల్ల జర్నలిస్టులు తమ కుటుంబాలకు మూడు పూటలా కూడు పెట్టలేని దుర్భర పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కేంద్రం ప్రభుత్వం సైతం జర్నలిస్టుల సంక్షేమానికి దృష్టి సారించడం లేదన్నారు. రాష్ట్రంలో కూడా అనేక మంది జర్నలిస్టులు మరణించడం జరిగిందన్నారు. వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసులను అరెస్టులను అడ్డుకోవాలన్నారు. జర్నలిస్టులకు రూ. 50 లక్షల ప్రమాదబీమా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియు డబ్లూయజే ఐజేయు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్వాల కృష్ణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరేష్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి జూపల్లి నరసింహులు, మాదాసు నాగార్జునతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నచూపు

- జిఓ నెం. 2 రద్దు చేయాలి




సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 02, మనం న్యూస్ : ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కాల్వ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ నెం. 2 తీసుకువచ్చి ప్రమోషన్‌ల విషయంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, ఈ జిఓ వలన గత నెలలో జరిగిన పజిహెచ్‌ఎం ప్రమోషన్‌లలో 105 పోస్టులు కోల్పోవడం జరిగిందన్నారు. జిఓ 2 ను రద్దు చేసి జిఓ 5ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కెమ్మసారం రవిందర్, అసోసియేషన్ అధ్యక్షులు హేమచందర్, సత్యకృష్ణ, పార్థసారథి, లక్ష్మణ్, శంకర్, నాయక్, మల్లయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, అక్టోబర్ 02, మనం న్యూస్ : నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని ఎన్ఆర్ఈజిఎస్ సభ్యురాలు కోల సద్గుణ రవిందర్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని బొంబాయి గ్రామానికి చెందిన పలువురికి టిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బొబ్బాయిపల్లి గ్రామ సర్పంచ్ కోల శ్రీనివాస్, కుకునూరుపల్లి వార్డు సభ్యులు శ్రీలత అనిల్‌కుమార్, రాచకొండ కనకయ్య, తెరాస నాయకులు కోల రవి, ఎండి ఉమర్‌ఖాన్, కొంతం రవి, పాల నరేష్, కోల బాలచందర్, బురమైన నర్సింలు, గౌటి స్వామి పాల్గొని పి. కృష్ణవేణి రూ.55 వేలు, పి. నవీన్‌కు రూ.25 వేలు, కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లి గాండ్ల కృష్ణ రూ. 55 వేలు, దండుగుల బాల్‌రాజుకు రూ. 26 వేలు, ముద్దాపూర్‌కు చెందిన కొంతం బాలవ్వకు రూ. 60 వేల చెక్కులు మంజూరు కాగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం మహేష్, ముద్దాపూర్ సర్పంచ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెప్పల స్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులుతూం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## స్టీల్ బాటిళ్లు.. టిఫిన్ బాక్సుల పంపిణీ



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 02, మనం న్యూస్ : ఉపాధిహామీ కార్మికులకు మంత్రి హరీష్‌రావు చొరవతో స్టీల్ వాటర్ బాటిళ్లు, స్టీల్ టిఫిన్ బాక్స్‌లు, బ్యాగులు పంపిణీ చేసినట్లు మిటపల్లి సర్పంచ్ వంగలక్ష్మి, నరసింహారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ చింతల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీలో ప్లాస్టిక్ నిర్మూలన దిశగా ఉపాధిహామీ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిళ్లు, టిఫిక్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి భవిష్యత్తులో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి కార్మికులకు స్టీల్ సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధిహామీ కార్మికులు ఇకపై పని చేసే సమయంలో ప్లాస్టిక్ వాడకుండా వీటినే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎప్పుడు తప్పు చేయలేదు నాపై ఎలాంటి కేసులు లేవు

- నియోజకవర్గ ప్రజలను తల దించుకునేలా చేయను
- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు
- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్సీ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం





లింగాల ఘనపురం, అక్టోబర్ 02, మనం న్యూస్ : నా రాజకీయ ప్రస్థానంలో నేను ఎప్పుడు ఏలాంటి తప్పులు, అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని నాపై ఏలాంటి కేసులు కూడా లేవని ప్రజలు అందరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని జీడికల్ శ్రీ వీరచాలా రామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని రాంచంద్రగూడెం, జీడికల్, గుమ్మడివెల్లి, సిరిపురం, కళ్లెం, మాణిక్యపురం, మందోని గూడెం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల కుడి కాలువ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తానని, ఖరీఫ్ సీజన్ వచ్చే సరికి కాలువ పూర్తి చేసి మండలంలోని అన్ని చెరువులు నింపుతానని అన్నారు. జీడికల్ ఆలయం పూర్తిగా అభివృద్ధి కాలేదని, జీడికల్ దేవాలయమునకు మా కుటుంబానికి సంబంధం ఉందని మా తండ్రి పుట్టిన వెంటుకలు తీశారాని మా కుటుంబసభ్యులు చెప్పేవారని అన్నారు. నేను గెలిచిన వెంటనే జనగామ నుండి జీడికల్ వరకు డబుల్ రోడ్డు వేయిస్తానానని అన్నారు. సిఎం కేసీఆర్‌ను దేవాలయమునకు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తా అని తెలిపారు.

**కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మవద్దు ...**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు వేస్ట్ అని అరిచేతులో వైకుంఠం చూపిస్తారని, కాంగ్రెస్ పాలించే ప్రాంతాలు రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, కర్ణాటకలో అభివృద్ధి ఎలా ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, అన్ని రాష్ట్రలలో పథకాలు ప్రవేశపెట్టాలని కేవలం ఎన్నికల కోసమే ఈ పథకాలు అని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ తెలంగాణకు చేసింది ఏమిలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామలకు వస్తారు అని వారి మాలు నమ్మి మోసపోవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మెన్లు మలిగే శ్రీశైలం, భూషిగంపల ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళి

- మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, అక్టోబర్ 02, మనం న్యూస్ : అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కషిచేయాలని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పరకాల పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్, అమరాధమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరకాల పట్టణంలోని కాచం వీరయ్య సెంటర్‌కూడలివద్దగాంధీ చౌక్ సెంటర్‌గా నామకరణం చేశారు.

## ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకం

- ఎంపీపీ తేజావత్ గోవర్ధన్
- పోస్టర్ ఆవిష్కరణ



నర్మెట్ట,అక్టోబర్ 02, మన న్యూస్ : సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమైనదని వారి సమస్యల పరిష్కారం పట్ల తాము అండగా ఉంటామని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సోమవారం ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వలబోజు రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కళ్యాణం మురళి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కోఆర్డినేటర్ సుదాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, కుంటి కమలాకర్, ఫోటోగ్రాఫర్ల జిల్లా కోశాధికారి వల్లభు శ్రీనివాస్, నాయకులు జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ వేషధారణలో విద్యార్థి



టేకుమట్ల, అక్టోబర్ 02, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా గాంధీ జయంతి వేడుకకు ఉద్దమారి మణేంద్ర అనే విద్యార్థి గాంధీజీ వేషధారణలో వస్త్రం యొక్క రాట్నం తింపుతూ చూడముచ్చటగా కనిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మారపల్లి తిరుమల, అంగన్వాడి ఆయా రాజమ్మ తోపాటు అంగన్వాడి పిల్లలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, వివి స్వప్న పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



లింగాల ఘనపురం, అక్టోబర్ 02, మనం న్యూస్ : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, కళ్లెం పిఏసిఎస్ డైరెక్టర్ ఎమూర్తి, గ్రామ సర్పంచ్ విజయమనోహర్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బస్వాగాని అనిల్, మండల యువజన అధ్యక్షుడు చిటకొౌరు సంపత్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నీల మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బూట్ రెడ్డి రాజ రవీందర్ రెడ్డి, బూరుగు మహర్షి, నాగభూషణం, పడిడ రాజశేఖర్, తుది యాదగిరి, గట్టగల్ల సత్తయ్య, దండు యాదగిరి, ఎలా ఆంజనేయులు, వంగ ఉప్పలయ్య, కళ్లెం గ్రామశాఖ శ్రీనివాస్, శ్రీదర్ రెడ్డి, యూత్ నాయకులు, అజయ్, ప్రకాష్, సురేందర్ పాల్గొన్నారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.

## బాపూజీ ఆశయాలను నెరవేరుద్దాం

- ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఎస్సై గైకాడ అనిల్ కుమార్
- ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామపంచాయతీలు, మహిళా సంఘాలు



నర్మె, అక్టోబర్ 02, మనం న్యూస్ : శాంతి అహింస పరమో ధర్మ అంటూ స్వాతంత్రోద్యమం నడిపి దేశానికి బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించిన మహాత్ముని ఆశయాలను అందరూ పాటించాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఎస్సై గైకాడి అనిల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జోగిపర్తి ఉపేందర్, ఉప సర్పంచ్ గోపగోని శ్రీనివాస్ గౌడ్, విఓ అధ్యక్షురాలు ఆమెడపు గీత అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటుగా పలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతిని నిర్వహించి మహాత్మునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహాత్ముడు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాలోతు శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు కళ్యాణం మురళి, జోజి రెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, కుంటి కమలాకర్, పిట్టల రాజు, సరాబు మధు, బచ్చు విక్రమ్, మెతుకు మధు, లక్ష్మణ్, శ్రీశైలం, పజ్జూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మండల నాయకులు

- రూ.30 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు



నర్మెట్ట, అక్టోబర్ 02, మనం న్యూస్ : టిఆర్ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, సర్పంచులు ఆమెడపు కమలాకర్ రెడ్డి, పగడాల విజయ నర్సయ్య సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గ్రామాలైన నర్మెట్ట హనుమంతపూర్ లతోపాటు మచ్చుపహాడు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించవలసిందిగా వారు మంత్రిని కోరారు వెంటనే స్పందించిన ఆయన గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికిగాను రూపాయలు 30 లక్షలు కేటాయించనున్నట్లు వారికి తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రి ఎర్రబెల్లికి కతజ్ఞతలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో వార్డు సభ్యులు పొన్నం బాలకష్ణ, ముక్కెరమహేందర్‌తదితరులు ఉన్నారు

## మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఎప్పటికి అనుసరణీయం

- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




వరంగల్, అక్టోబర్ 02, మనం ప్రతినిధి : మహాత్మా గాంధీ సత్యాగ్రహం-అహింస సిద్ధాంతాలు ఎప్పటికీ అనుసరణీయమని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం మహత్మ గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, ఆర్డిఓ వాసు చంద్ర తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవాళికి గొప్ప సందేశం, మార్గాన్ని చూపించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. భారత స్వతంత్ర సంగ్రామంలో పాలుపంచుకుంటున్న నేతలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి తన ప్రసంగాల ద్వారా భారతదేశ స్వాతంత్ర ఆవశ్యకతను తెలియచేసి దేశంలోని ప్రజలందరినీ స్వాతంత్ర సంగ్రామంలో భాగస్వాములను చేసి తన అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అధిపతులతో శాంతియుతంగా పోరాటం సాగించి దేశ స్వాతంత్రం సాధనలో ప్రధాన పాత్ర పోషించిన మహాత్మా గాంధీ భారతదేశ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. యువత గాంధీజీ బాటలో నడిచి ప్రపంచ శాంతికి కృషి చేయాలని అన్నారు. అలాగే మహాత్మాగాంధీ స్ఫూర్తితో గ్రామాలు సంపూర్ణంగా అభివద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందించేందుకు అధికారులంతా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన భీమారం గ్రామ రజక కులస్తులు

హనుమకొండ సుబేదారి, అక్టోబర్ 02, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 55 డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికీ చెందిన సుమారు 50 మంధి రజకులు, ఇతరులు సోమవారం హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోనీ ఎమ్మెల్యే నివాసంలో 55 వ డివిజన్ కార్పోరేటర్ రజిత వెంకటేశ్వర్లు అద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో మాదారపు సదానందం, గట్టికొప్పుల నవీన్, మాదారపు వెంకట్రాములు, లక్ష్మి, రమ, సురేష్, లత, చందనగిరి రోహిత్, పున్నం కోమల, మహేష్, శ్రీహర్ష, సురేష్, పాలడుగుల స్వామి, సుజాత, హరీష్, సుష్మిత, పున్నం బాబు, రజిత, రష్మిత, శివ, కేసరాజు శ్రీను, హారిక, మౌనిక, అనసూర్య తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, గ్రామ అధ్యక్షులు రాయికంటి సురేష్ కుమార్, రాయికంటి సుదాకర్, దివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, భగత్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

- బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణ రెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య



చెన్నారావుపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడుక అనిల్ కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణ రెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య దివ్యాంగుడు తడుక అనిల్ కుమార్‌కు ట్రై సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పింఛన్లు. మూడు చక్రాల వాహనాలను, ట్రై సైకిల్స్ అందజేస్తూ వారికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ రఫీ, తోటి శ్రీనివాస్, దారవత్ శ్రీను, ఉప సర్పంచ్ మాధవి, కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు బండి ఉపేందర్, సురేందర్, మహేందర్ రెడ్డి, మరాఠీ నర్సయ్య, పరకాల రాజన్న, దేవ్ సింగ్, అంగన్వాడి లు దేవమ్మ, విజయ, లక్ష్మి బాయి, మంజుల, మహిళ సమైక్య సిఏ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ గురుకులంలో గాంధీ జయంతి వేడుకలు



చెన్నారావుపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, హెచ్‌ఎం కరుణాకర్, వల్ల వేణు, బొనగాల రమేష్, మేడి రమేష్, కష్ణమోహన్, అల్లం రవి, చినరాజు, ముదురు పద్మ, కవిత, రజిత, రోజా, రోజా రాణి, సంధ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## సింగరాజుపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా



వరంగల్ రూరల్, అక్టోబర్ 02, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గం దామెర మండలం సింగరాజుపల్లి గ్రామంలో రూ 3 కోట్ల 4 లక్షలతో సింగరాజుపల్లి నుంచి హరిచ్చంద్ర నాయకతండా వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతు న్నారని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాలలో రోడ్ల పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అక్కడక్కడ కొన్ని రోడ్లు మరమత్తులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులు పద్ధతి మార్చుకొని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. మోదీ అంటే నమ్మించి మోసం చేయడమేనని ప్రజలందరికీ తెలుసునని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్‌నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో వెలుగులు

- కౌకొండ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా



నడికూడ, అక్టోబర్ 02, మనం న్యూస్ : నడికూడ మండలం కౌకొండ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.1 కోట్ల 55 లక్షలతో కౌకొండ గ్రామం నుంచి నర్సింహులపల్లి (వయా ఒర్రెబాట) నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు పాలించి రాష్ట్రాన్ని అంధకారం చేసిందని, సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో చెప్పి గ్రామాలలో తిరగాలని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో రైతుల గురించి పట్టించుకునే నాథుడే లేదని, దీంతో వారు తెలంగాణకు వచ్చి పంటను అమ్ముకుంటున్నారని గుర్తుచేశారు. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను గ్రామాల్లో గ్రామస్తులు సరైన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతకి గాంధీ సేవ పురస్కార్ అవార్డు



ఎల్బీనగర్, అక్టోబర్ 02 (మనం న్యూస్) : అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డికి గాంధీ సేవ పురస్కార్-2023 అవార్డును సోమవారము అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నందుకుగాను, సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నందుకుగాను గాంధీ క్లబ్ ఇంటర్నేషనల్ 2023 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక గాంధీ సేవ పురస్కారాన్ని అందుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పురస్కారం లభించడం పట్ల అందించిన సహకారానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు పొందడం ద్వారా సామాజిక బాధ్యత రెట్టింపు అయిందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ బాటలో నడవాలి

- అధ్యక్షుడు పెండ్యాల నగేష్



ఎల్బీనగర్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆర్కే పురం లోని పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సత్యం, అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, మంత్రి రవీందర్ రావు, కొండ్ర శ్రీనివాస్, రమేష్ గుప్త, జాహేద్, జగన్, శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి, అనురాధ శర్మ, వల్లూరి రమేష్, పబ్బు శ్రీనివాస్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు



ఎల్బీనగర్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ ఆధ్యాత్మిక కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వాసవి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరీ శేట్టి చంద్ర శేఖర్ గుప్తా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఐయిత అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, చిలుక ఉపేందర్ రెడ్డి, దామోదర్, రాంకిషన్, లక్ష్మయ్య, శుభాకర్, ఉమాపతి, రామస్వామి, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కోటపల్లి, అక్టోబర్ 02. (మనం న్యూస్): మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం నాడు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్కల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనంతరాజు రెడ్డి మాజీ మత్స్యశాఖ అధ్యక్షుడు బందయ్య, ఉప సర్పంచ్ రియాజ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అమర్నాథ్ రావు, గ్రామ పెద్దలు తమ్మని శ్రీనివాస్, చిత్ర శేఖర్, బాకర్, బండి నర్సింలు, మహబూబ్, ఉప్పరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



**రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆర్కే పురంలోని పలు కాలనీలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పద్మా రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు, బస్తీ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.**

**- ఎల్బీనగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్)**

# గళమెత్తిన కలం వీరులు..!

- మీడియా రక్షణ చట్టం అమలు చేయాలి
- తాండూరులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషికి తీర్మానం
- హెల్త్ కార్డులు అమలు చేసి, రైల్వే పాసులు పునరుద్ధరించాలి
- తాండూరులో బైక్ ర్యాలీ
- టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి
- మహాత్మ గాంధీకి వినతిపత్రం అందజేత





తాండూరు, అక్టోబర్ 02. మనం న్యూస్ : నిరంతరం పనిచేసే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారానికి గళమెత్తారు. తాండూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ నేతలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచాలని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ తాండూరు డివిజన్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకట్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి డి. రామకృష్ణల ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, సీనియర్ జర్నలిస్టు భీంసేన్ రావు, క్రమశిక్షణ సంఘం సభ్యులు వెంకటేశం(వాసు)లు హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టులకు సంక్షేమ నిధి ఏర్పాటు. అర్హులైన విలేకరులకు ఇండ్ల స్థలాలు. హెల్త్ కార్డులు, రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాలపై చర్చించారు. అనంతరం శాంతియుతంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి, ఇందిరా చౌరస్తా, నెహ్రూ గంజ్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం జిల్లా అధ్యక్షులతో పాటు యూనియన్ నేతలు మహాత్మ గాంధీకి నివాళులు అర్పించి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు సంక్షేమ నిధిని రూ.100 కోట్లకు ఉన్న దానిని రూ.1000 కోట్లకు పెంచాలన్నారు. ఈ విషయంలో స్థానిక సమాచార మంత్రి మహేందర్ రెడ్డి చొరవ చూపాలన్నారు. అంతే కాకుండా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలన్నారు. దీనిపై ఎంపీ రంజిత్ రెడ్డి పార్లమెంట్లో ప్రస్తావించాలన్నారు.అదేవిధంగా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, గతంలో ఉన్న దాడుల కమిటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసి న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు ప్రత్యేక దృష్టితో తాండూరులో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు దృష్టి సారించాలన్నారు.తాండూరు డివిజన్ జర్నలిస్టు నిధికి తీర్మానంఅంతకు ముందు చైతన్య కళాశాలలో జరిగిన సమావేశంలో తాండూరు డివిజన్ జర్నలిస్టు యూనియన్ సంక్షేమ నిధి ఏర్పాటుకు తీర్మానించారు. అత్యవసర సమయంలో ఆపదలో ఉన్న విలేకరులను ఆదుకునేందుకు తోడ్పడుతుందన్నారు. జర్నలిస్టు నిధికి తనవంతుగా రూ.11 వేల విరాళం అందిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ప్రకటించారు. మిగతా జర్నలిస్టులు కూడా తోచిన విరాళాన్ని నిధికి అందజేయాలన్నారు.త్వరలోనే విధి విధానాల అమలుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే తాండూరు పట్టణ అధ్యక్షులు మఠం నిరంజన్ స్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, తాండూరు మండల అధ్యక్షులు సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వెంకట్రామ్ రెడ్డి, రాంరెడ్డి, బషీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సైదప్ప, యాలాల మండల అధ్యక్షులు రాఘవేంద్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి నర్సింలు, జర్నలిస్టులు శాంతుకుమార్, నర్సింలు, ఎం. సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి, గౌస్, వడ్డె శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీకాంత్, గోపాల్, దీపక్, నవీన్, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకం గాంధీ జీవితం రవీందర్ గౌడ్

కోడంగల్, అక్టోబర్ 02. మనం న్యూస్ ; కోడంగల్ నియోజకవర్గ పరిధిలో గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ఎంపిపి హేమిబాయి, ఎంపిటిసి లు శేరినారాయణ రెడ్డి,శ్రావణ్ గౌడ్, ఎంపిఓ పాండునాయక్, మరియు రెవెన్యూ సిబ్బంది గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మాగాంధీ జీవితం యావత్ ప్రపంచానికి స్పూర్తి దాయకం అన్నారు. శాంతి సత్యం, అహింసా అనే ఆయుధాలతో యావత్ భారత దేశ పౌరులందరినీ స్వాతంత్ర్య సమరంలో భాగస్వామ్యం చేసి, స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడనీ కొనియాడారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు బాకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నాందార్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల పోరాటం వెలకట్టలేనిదన్నారు. భారత ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రీ దేశాభివృద్ధికి నిస్వార్థ సేవలు చేశారన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసని వెంకటయ్య, మాజీ వార్డు మెంబర్ అంజిలయ్య, ఎం.వెంకటయ్య, కారోబార్ నర్సిములు, లక్ష్మినారాయణ, బుగ్గప్ప, తదితరులు పాల్గొన్నారు.





## మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి


- ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్దించాలి
- వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఆందోళన



వికారాబాద్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయడంతో పాటు ప్రత్యేకంగా మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలని ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎం. వైద్యనాథ్, వికారాబాద్ టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా శాఖ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో అందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులను వెంటనే పునరుద్దించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సొంత ఇంటి కల దశాబ్ధాలు గడుస్తున్నా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సాకారం కాలేదన్నారు. అర్హులైన వారికి నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ, జిల్లా కోశాధికారి కె. రాఘవేందర్, జిల్లా కార్యదర్శి డి.మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. ఆనంద్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జాకా వెంకటేష్, కోశాధికారి అశోక్, యూనియన్ నాయకులు పి. చుక్కయ్య, ఎండి షఫీ, ముత్తిరగల్ల శేఖర్, ప్రమోద్, కృష్ణ, ప్రశాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

- టిపిసిసి. ప్రధాన కార్యదర్శి జెడ్పీటిసి ధారా సింగ్



పెద్దేముల్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికిటిపిసిసి.ప్రధాన కార్యదర్శి జెడ్పీటిసి ధారా సింగ్. వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభరణి పెద్దేముల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి పూలమాలవేసి నివాళులుర్పించారు.అనంతరం టిపిసిసి. ప్రధాన కార్యదర్శి జెడ్పీటిసి ధారా సింగ్ మాట్లాడుతూ. జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ధారా సింగ్ కొనియాడారు. కాలి నడకతో దేశాన్ని చుట్టేసి అహింస లేకుండా బానిస బతుకులకు చరమ గీతం పాడి నిద్రిస్తున్న దేశాన్ని జాగృతం చేసిన భారత జాతి పీత మన శాంతి దూత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.టీపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎండి. రియాజ్. కో ఆప్షన్ నెంబర్ గాజీ పూర్ నసీర్. మాజీ ఉపసర్పంచ్ కోహిర్ గోపాలకృష్ణ. వార్డ్ మెంబర్ ఎండి ఫయాజ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. బుద్ధారం వెంకటయ్య.డివై నర్సిములు. వడ్ల.ఆనందచారి. వడ్ల వీరప్ప. కోళ్ల పెంటప్ప. ఎండి. మినాజ్. కోళ్ల గోపాల్. పెండ్యాల వెంకటేశం. రాజు. బోయిని అంజి. గౌరప్ప.తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

- నిరుపేదలకు మెరుగైన వైద్యం
- రూ.29 లక్షల చెక్కుల పంపిణీ



తాండూరు, అక్టోబర్ 02. మనం న్యూస్ : నిరుపేదల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే కెసిఆర్ ఒక లక్షమని ఎమ్మెల్యే పైలట్ రేవతి రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ నిధి పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు మండలం, పెద్దేముల్ మండలం వివిధ ప్రాంతాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు రూ. 29 లక్షల 14 విలువైన చెక్కులను ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడే వారికి ఆర్థిక చేయూతనందిస్తుందన్నారు. సీఎం. సహాయ నిధి పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన పెద్దోళ్ల దీపా నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయూం), సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

- ఘనంగా ఆర్ఐ రాజు రెడ్డి ఆధ్వర్యంలో..



పెద్దేముల్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాజు రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలపైగా బ్రిటీష్ ఆంగ్లేయులు పాలించి దేశ సంపదనుకొల్లగొట్టారని, అపాలనను అంతమొందించడానికి గాంధీ చేసిన కృషి మరవలేనిదని అన్నారు. అనేక ఉద్యమాలు చేసి దేశానికి స్వతంత్రాన్ని తెచ్చిపెట్టిన గొప్ప నేత మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. నేటి యువత ఆ మహనియుడిని ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని, వారి స్ఫూర్తితోనే ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యాలయ సిబ్బంది. రమేష్. కిష్టప్ప. గాజీపూర్ జనార్ధన్. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ




కోస్గి. అక్టోబర్ 02. (మనం న్యూస్) : కోస్గి పట్టణంలోని ఈ నెల 4న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పర్యటిస్తున్న నేపత్యంలో సోమవారం ఎస్పీ వెంకటేశ్వరులు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, ప్రారంబోత్సవాలకు వెళ్లే మార్గాలను పరిశీలించారు.సభ ప్రాంగణం, బారికేడ్లు ఏర్పాటు పోలీస్ బందోబస్తుపై స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు.

## టిడిపి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



పరిగి, అక్టోబర్ 02. మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం టిడిపి నేతలు వర్ష మోని బాబు దోమ శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఒకరు నవయుగ స్థాపనకు నాంది పలకాలి అని అన్నారు ప్రతి ఒక్కరూ శాంతి సహనం అలవాటు చేసుకోవాలన్నారు గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో బాలనగర్ రాజు బేకరీ యశ్వంత్ కేశవులు శ్రీనివాస్ చింటూ శీను వంశీ రమేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై పోరాడేది ఏఐవైఎఫ్

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు

హుజూర్‌నగర్, అక్టోబర్ 2, మనం న్యూస్: నేటి యువత నిరుద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందించి సమస్యల పరిష్కారం కోసం కేంద్రప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేది ఒక ఏఐవైఎఫ్ సంఘం మాత్రమే అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ పట్టణ మహసభ జక్కుల సందీప్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చేపూరి కొండలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువకుల ఓట్లతోని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించడమే కాకుండా ప్రభుత్వం రంగసంస్థలైన లాభాల్లో ఉన్నటువంటి ఎల్ఐసీ, బిఎస్ఎన్ఎల్, ఉక్కు పరిశ్రమలు, రైల్వే లాంటి అనేక ప్రభుత్వం రంగసంస్థలను కార్పొరేట్ వ్యక్తులు అంబానీ, అదానీలకు కట్టబెట్టిందని విమర్శించారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో సాధించకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ పట్టణంలోని పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు యువకులు నిరుద్యోగుల సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సీపీఐ పట్టణ కార్యవర్గసభ్యులు జడ వెంకన్న, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కడారు మధు, పట్టణ కార్యవర్గసభ్యులు బొడ్డు కృష్ణ, రామిశెట్టి సురేస్, శివ, అంజి, నాగరాజు, వీరబాబు, నవీన్, నాగేంద్రబాబు, అల్లా భాష తదితరులు పాల్గొన్నారు.




## కేసిఆర్ రజాకార్ల పరిపాలనను కొనసాగిస్తున్నారు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 02, మనం న్యూస్: రాష్ట్రంలో సిఎం కేసిఆర్ రజాకార్ల పరిపాలనను గుర్తు తెచ్చేలా పాలిస్తున్నారని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ ఆరోపించారు. సోమవారం మంత్రి కేటిఆర్ పర్యటనలో భాగంగా ముందస్తు అరెస్టు చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు, ప్రజల సమస్యలను ప్రశ్నించ డమే బిఆర్ఎస్ పాలనలో నేరంగా మారిందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పాడిందే నీళ్లు, నిధులు, నియమాకాలపై అని గత 9 ఏళ్లుగా సిఎం కేసిఆర్ పాలనలో బిఆర్ఎస్ పార్టీ నేతలకే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతుందని, అరకొర నోటిఫికేషన్స్ విడుదల చేసి చేతులు దులుపుకుంటుందని, సూర్యాపేటలో ప్రభుత్వ డీగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు చదువు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. సమస్యలపై ప్రశ్నించిన తనలాంటి వారిని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు.


## కాంగ్రెస్‌లోకి బిజెపి నాయకులు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 02, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ర అశోక్‌రెడ్డి, మరి కొందరు కార్యకర్తలతో రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరచకాలకు చరమగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందని, సిఎం కేసిఆర్ ప్రజా వ్యతిరేకతకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సమూల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీ కండువ కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనగాని రాంబాబు, ఫరూక్, నామ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మేళ్ళచెర్వు, అక్టోబర్ 2, మనం న్యూస్: మేళ్ళచెర్వు మండలం వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షులు శాగంరెడ్డి కోటిరెడ్డి సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ. మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ప్రతికార్యకర్త కు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపి స్తానన్నారు. అర్హులైన వారందరికి గృహలక్ష్మీపథకం ద్వారా డబుల్‌బె డ్‌రూం ఇండ్లు నిర్మిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేం దుకు అన్ని వరాల ప్రజలు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# గాంధీ జీవితం నేటి తరానికి ఆదర్శం





సూర్యాపేట, అక్టోబర్ 02, మనం ప్రతినిధి: జాతీపిత మహత్మగాంధీ ఆశయాలను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం గాంధీ 154వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సత్యగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ శంకర్, అధికారులు నాగేందర్, సుదర్శన్‌రెడ్డి, రంజీత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### గాంధీకి నివాళులు అర్పించిన ఎస్పీ

మహత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎస్వీ డీగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఎస్పీ రాజేంద్ర కూమార్ జాతిపిత మహత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషన్ ఎస్పీ నాగేశ్వర్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





తిరుమలగిరి, ఆక్టోబర్ 02, (మనం న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు మహేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటిలో

మున్సిపాలిటి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి మున్సిపల వైస్ ఛైర్మన్ ఎస్. రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీను గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సలర్లు బత్తుల శ్రీను, కుదురుపాక శ్రీలత, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియాలత, కోఆప్షన్ మెంబర్ యాకూబ్‌పాషా, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

### జాజిరెడ్డిగూడెంలో

గాంధీ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సందీప్‌కుమార్, సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఎపీవో ఉపేందర్, టీఏలు యాదమ్మ, దీపిక, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



తిరుమలగిరి, ఆక్టోబర్ 02, (మనం న్యూస్): అనునిత్యం తిరుమలగిరి మున్సిపాలిటి పరిశుభ్రత, హరితహారానికి పాలుపడే మున్సిపాలిటి సిబ్బందికి దుస్తులను పంపిణీ చేయడం హర్షనీయమని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా దాత రహమాన్ అలీ దుస్తులు అందించారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికులు వీధులు మురికి కాలువలు శుభ్రం చేస్తు ప్రజలు ఏలాంటి రోగాల బారిన పడకుండా పనిచేస్తారని ఒకరంగా సమాజానికిసేవ చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సారంగుల నర్సయ్య, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలి



నాగారం, ఆక్టోబర్ 02, (మనం న్యూస్): ఈనెల 6,7,8 తేదిలలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫోటో గ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి కోరారు. ఈసందర్భంగా నాగారం మండల కేంద్రంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మదుర జ్ఞాపకం లాంటిదన్నారు. ఫోటో గ్రఫీలో రోజు రోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాని ఉద్దేశంతో ఫోటో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలకు అందరూ పాల్గొని కొత్తదనాన్ని నేర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొదిల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బండారు లాలు, నాగారం మండల అధ్యక్షుడు బొబ్బిలి మహేష్, కోశాధికారి తరాల కృష్ణ, ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, కార్యవర్గ సభ్యులు మురళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బషీరాబాద్ మండలంలో గాంధీ జయంతి వేడుకలు

బషీరాబాద్, అక్టోబర్ 2, మనం న్యూస్ ప్రపంచానికి హింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన స్వతంత్ర సమరయోధు డు, జాతిపిత మహాత్మా గాంధీ 154వ. జయంతి బషీరాబాద్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో మరియు జీవన్గి గ్రామంలో సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ సునీత నర్సింలు,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి పూజ చేయడం జరిగింది, ఈ సందర్భంలో సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ పూర్మ సునీత నర్సింలు,మాట్లాడుతూ అహింసా మార్గంలో నడుచుకోవాలని, చెడు వినకు, చెడు మాట్లాడకు, చెడు చేయకుఅని మహాత్మా గాంధీ చెప్పడం జరిగిందని అన్నారు, స్వాతంత్రం తేవడానికి గాంధీ గారు కృషి ఎంతో ఉంది అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జగదీష్, గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, మల్లికార్జున్, రాములు, దేవేంద్ర అప్ప, గోపాల్, భీమ్ రెడ్డి, మాధవ రెడ్డి, భీమప్ప,అంజిలప్ప, బసప్ప, బాలకృష్ణ,నారాయణరెడ్డి, అంజిలప్ప, లక్ష్మయ్య, వసంతప్ప, మాణిక్యప్ప, ప్రభాకర్, బసప్ప, లక్ష్మప్ప, ముగులప్ప, అనంతప్ప,ప్రకాశం, రామప్ప గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లపై దాడులు, జరిమానా




తిరుమలగిరి అక్టోబర్ 02 మనం న్యూస్ః పట్టణంలోని హోటళ్లపై మున్సిపల్ సిబ్బంది సోమవారం గాంధీజయంతి సందర్భంగా దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గాంధీ జయంతి రోజున చికెన్‌తో తయారు చేసిన బిర్యానీలు అమ్మకూడదని నిబంధనలు ఉన్న వాటిని అతిక్రమించి విక్రయిస్తున్న గ్రీన్ బకెట్ దుకాణ యజమానికి రూ. 2వేలు, అన్నపూర్ణ ఫాస్ట్‌ఫుడ్ నిర్వాహకునికి రూ. 1000 చొప్పున జరిమాన విధించారు. ఈ దాడులలో మున్సిపల్ మేనేజర్ ఖదీర్, లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు టవళ్ల పంపిణీ



తిరుమలగిరి, అక్టోబర్ 02, మనం న్యూస్: అనునిత్యం పరిశుభ్రతకు పాటుపడే మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దాత రెహమాన్ అలీ టవళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వీధులు, మురుగుకాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తు ప్రజలు ఏలాంటి రోగాల బారిన పడకుండా పని చేస్తున్నారని, ఒకరకంగా సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం అధ్యక్షుడు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, సభ్యులు న ర్సయ్య, పద్మారెడ్డి, లక్ష్మయ్య, పారిశుధ్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీకి నివాళులు ఆర్పించిన వట్టె రేణుక




సూర్యాపేట టౌన్ అక్టోబర్ 02, మనం న్యూస్: మహత్మగాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహానికి 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టె ఐలమ్మ, వలాల సైదులు, జానయ్య, కుంభం వెంకన్న, ఆవుల అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎంపిపి గుండగోని కవిత ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు రమేష్, ఎపిఓ కృష్ణ, యాదగిరి, దశరథ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పాలకీడు, అక్టోబర్ 2, మనం న్యూస్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సం ఘం గౌరవ అధ్యక్షులు గుండా భిక్షపతి, అధ్యక్షులు యాద ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి జనంపల్లి వెంకటేశ్వర్లు,కోశాధికారి ఊటుకూరు సైదయ్య, సీపీఎం నాయకు లు కందగట్ల అనంతప్రకాష్, బాల య్య, ధనుంజయ, శ్రీను, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మ ణ్, శేఖర్, సైదులు, శ్రీణు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నాగారం, అక్టోబర్ 02, (మనం న్యూస్): మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బహుజన ఆత్మగౌరవ ప్రతిక సర్దార్ సర్వాయి పాపన్నగడ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళన సభ వాల్ పోస్టర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలంగాణ గౌడ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదిన మామిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టూరిజం శాఖ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, తెలంగాణ చిత్తలూరి కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు సఖి కేంద్రం అండగా నిలుస్తుంది

- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, (మనం న్యూస్): ఇంటా, బయట వేధింపులు, లైంగిక దాడులు, సామాజిక సమస్యలతో బాధపడే, హింసలకు గురయ్యే మహిళలకు అండగా నిలుస్తూ కావలసిన న్యాయ సహాయాన్ని అందించడానికి జిల్లా కేంద్రంలో సఖీ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీలో 65.19 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సఖి వన్ స్టాప్ భవనాన్ని కలెక్టర్ గోపి, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంరక్షణ ధ్యేయంగా సఖి వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్త్రీలు ప్రధానంగా ఎదుర్కొనే వేధింపులు, గృహహింస, వరకట్న సమస్యలు, అక్రమ రవాణా వంటి సమస్యల పరిష్కరించేందుకు సఖి కేంద్రం కృషి చేస్తుందన్నారు. హింసకు గురైన మహిళలకు, వయస్సు, తరగతి, కులం, విద్యా స్థితి, వైవాహిక స్థితితో సంబంధం లేకుండా శారీరక, లైంగిక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్న స్త్రీలకు మద్దతు, పరిష్కారాలు సఖి వన్ స్టాప్ సెంటర్‌లో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అనుమల్ల శోభారాణి, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి, కార్పొరేటర్లు దిండిగాల మహేష్, గంధె మాధవి, గుగ్గిళ్ళ జయశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునందన్ రావు, డిడబ్ల్యుఓ సరస్వతి, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, సిడిపిఓలు సబిత, కవితా, కస్తూరి, ఉమా, సఖి సపోర్టివ్ ఏజెన్సీ కొండవీటి సత్యవతి, సఖి నిర్వాహకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతిపిత జయంతి, ఘన నివాళులు



తిమ్మాపూర్, అక్టోబర్ 2, (మనం న్యూస్)జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట పాఠశాలలు, కార్యాలయాల్లో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి, చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. దీనిలో భాగంగా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో మానకొండూర్ ఎ మ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ సత్యగ్రహమే అయుధంగా అహింస, శాంతి మార్గ ములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహా త్మగాంధీ. వారు చూపిన శాంతి మార్గములో ప్రతి ఒక్కరూ పయణిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



రామకృష్ణాపూర్,అక్టోబర్ 2 (మనం న్యూస్) :గాంధి జయంతిని పురస్క రించుకొని క్యాతనపలి పురపాలక సంఘ కార్యాలయంలో మహాత్మా గాంధి చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వచ్చతా హి సేవ కార్యక్రమములో భాగంగా క్యాతనపల్లి పట్టణములో పారిశుద్ధ్య పనులను ప్రోత్సహించిన వారిలో ముగ్గురికి శ్రమధాన్ ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం నుండి శేషాపల్లి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్ పర్సన్ ఏర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, గడ్డం సంపత్,జాడి శ్రీనివాస్, పార్వతి విజయ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి



కరీంనగర్, అక్టోబర్ 02, (మనం న్యూస్): జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మ గాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాల వేసి నమస్కరించి నివాళులు అర్పించారు.వారి జీవిత చరిత్ర లపై పలు విద్యార్థులు ప్రసంగించగా వారికి బహుమతులను ప్రదానం చేశారు.శాంతియుత మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను వారి సేవలను కొనియాడారు..ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది సరితా రెడ్డి, రజమల్లయ్య, గౌతమి, లక్ష్మి, బీ ఆర్ ఎస్ యువ నాయకులు కత్తి శ్రీనివాస్ గౌడ్, వడ్లకోండ పర్షరాములు, శ్రీకాంత్, దినేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలి

- ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు
- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల, అక్టోబర్ 02, (మనం న్యూస్): మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని శాంతి, అహింసా పద్ధతి మార్గంలోనే వెళ్ళాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ధారవత్ సంతోష్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గొప్పగా అహింసా పద్ధతుల్లో పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీ మహాత్ముడని, ఆయన అడుగు జాడల్లోప్రతి ఒక్కరు నడువాలని కోరారు. పట్టణంలోని గాంధీ చౌకులో సోమవారం నాడు గాంధీ జయంతి వేడుకలను జరిపారు. అక్కడికి వచ్చిన ముఖ్యులతో పాటు పాల్గొన్న నేతలు, పట్టాన ప్రముఖులు గాంధీవిగ్రహానికి పూల మాలలు వేసి మహాత్ముడికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, స్థానిక శ్రీ విశ్వనాథ ఆలయం కమిటీ చైర్మన్ ముకేష్, కౌన్సిలర్ సురేష్ బల్దువా , ఇతరులు పాల్గొన్నారు.

## జీతాల నిలుపుదల కుట్రను సింగరేణి కార్మికులు గుర్తెరగాలి

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య



మంచిర్యాల, అక్టోబర్ 2, (మనం న్యూస్): 11వ వేతన ఒప్పందం సెప్టెంబర్ నెల జీతాలు సింగరేణిలో కార్మికులకు పాత పద్ధతి ప్రకారం చెల్లిస్తారని, కార్మికులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఇందులో జరిగిన కుట్రను కార్మికులు తెలుసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, వేజ్ బోర్డు మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోల్ ఇండియాలోని కొంతమంది అధికారులు కార్మికుల, అధికారుల జీతాల వత్యాసంపై డిపిఇ గైడ్ లైన్స్ పాటించక పోవడం వల్లనే ఈ సమస్య తలెత్తిందన్నారు. జబల్ పూర్ కోర్ట్ కు వెళ్లిన సందర్భంలో కోల్ ఇండియా న్యాయస్థానం యాజమాన్యాన్ని మాత్రమే పార్టీని చేసిందని, సింగరేణి గురించి ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. కానీ టిబిజికెఎస్ మాత్రం తామే వేతనాలిప్పిస్తున్నట్లు ఫోజులు కొడుతోందని విమర్శించారు. యాజమాన్యం కూడా టిబిజికెఎస్‌తో చేతులు కలిపి కార్మికులను అయోమయంలోకి నెట్టిందని పేర్కొన్నారు. టిబిజికెఎస్ చేస్తోన్న కుట్రలను కార్మికలోకం గమనించాలని సీతారామయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సారి కార్మికుల్లో ప్రభుత్వం మీద టిబిజికెఎస్ మీద వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఇలాంటి ట్రిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు. బదిలీవర్కర్లకు జనరల్ మజ్దూర్ ఇచ్చే విషయం లో నెలన్నర క్రితం సర్కులర్ ఇచ్చిన జనరల్ మజ్దూర్ ఆలస్యం చేసిన యాజమాన్యం రూపాయి కూడా జీతం పెరుగని బదిలీ వర్కర్ల పర్మినెంట్ విషయంలో ఎన్నడూ లేని విధంగా చివరికి కెసిఆర్ పేరు వాడుకోవడం కూడా చీఫ్ ట్రిక్ గా చూడవచ్చన్నారు. చివరకు కార్మికుల వేతనాల విషయంలోనూ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మికులకు వేతనాలు అందించడం లేదన్న వార్తలు వెలువడినప్పుడు కనీసం ఎలాంటి ప్రకటన చేయని టిబిజికెఎస్ తామే వేతనాలు అందించేలా కృషి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, నాయకులు ముస్కె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి, అక్టోబర్ 2, (మనం న్యూస్): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి ఘనం గా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహా త్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశే ఖర్ రావు, కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, నాయకులు రాజేశ్వర్ గౌడ్, అ రి సె మురళి, షేక్ నవాబ్, తదితరులున్నారు.

## నగర ప్రజల సంక్షేమమే ధ్యేయం

- నగరాన్ని అందంగా తీర్చి దిద్దుతున్నాం
- ప్రజలు మల్లీ ఆశీర్వదిస్తే నగరాన్ని అభివృద్ధి చేస్తా
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2(మనం న్యూస్) :నగర ప్రజల గౌరవం పెరిగేలా కరీంనగర్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నట్లు , భవిష్యత్ తరాలకు గొప్ప నగరాన్ని అందించాలనేదే లక్ష్యంతో పని చేస్తున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ అభివద్ధిలో భాగంగా సోమవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పలు డివిజన్లలో పర్యటించారు. 133.84 కోట్ల రూపాయల సీఎం హామీ కి చెందిన వివిధ పనులకు సంబంధించి 58,42,40,17,14,15 డివిజన్‌లలో భూమీ పూజ చేశారు. అంతర్గత రోడ్లు, ఎస్ డబ్ల్యూజీ పైప్ లైన్,మంచినీటి పైప్ లైన్ పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి అధికారం ఇస్తే మల్లీ తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు గురౌతుందని అన్నారు. మొదటగా 58వ డివిజన్‌లో మంత్రి గంగుల స్థానిక కార్పొరేటర్ గందె మాధవి మహేష్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలో 50 ఏళ్లలో జరగని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, పలువురు కార్పోరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు దీక్షకు సంపూర్ణ మద్దతు

- టిడిపి కార్యాలయంలో సత్యమేవజయతే దీక్ష
- వంచ శ్రీనివాసరెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 2, (మనం న్యూస్): గాంధీ జయంతి రోజున రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తర పున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భువనేశ్వరి చేపట్టిన ఒకరోజు దీక్షకు కూడా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్ఖానాగడ్డ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసినంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి పారమెంట్ కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్యమేవజయతే దీక్షలో పాల్గొని బాబుకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, వాణిజ్య సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పట్టణ ప్రధాన కార్యదర్శి హయగ్రీవ చారి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, మహిళ ప్రధాన కార్యదర్శి అనవేని రజిత, ఎస్.కె అహ్మద్, జోగేంద్ర సింగ్, సాధినేని ప్రభాకర్, మేకల రాజ మల్లయ్య, సంధి మునిరాజ్, ఇట్టే మల్లేశం, కుమ్మరి దుర్గయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కార్మికులకు యధావిధిగా వేతనాల చెల్లింపు

- ఆందోళన అవసరం లేదు
- టిబిజికెఎస్



మంచిర్యాల, అక్టోబర్ 2, (మనం న్యూస్): సింగరేణి కార్మికులకు యధావిధిగా మూడవ తేదీన వేతనాలు చెల్లిస్తారని టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కెంగర్ల మల్లయ్యలు సోమవారం ప్రకటించారు. సింగరేణి కార్మికులను కొంత మంది గందరగోళ పరుస్తున్నారని, కోల్ ఇండియాతో పాటు ఇక్కడ కూడా వేతనాలు నిలిపివేస్తున్నారనే ప్రచారం సాగిస్తున్నారని, వాటిని కార్మికులు విస్మరించవద్దని సూచించారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన జీత భత్యాల పే స్లిప్పులు ఎస్ఏపి సిస్టంలో కనిపించక పోవడం వల్ల ఆందోళన రేకెత్తిందని, కోల్ ఇండియా అధికారుల సంఘం తప్పుపట్టి 11 వ వేతన ఒప్పందం సరిగా జరగలేదని జబల్పూర్ హై కోర్ట్ లో కేసు వేయడం, కోర్ట్ తీర్పు ఇవ్వడమే దీనికి కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం అప్పీలుకు వెళుతున్న దృష్ట్యా ఈ నెల 3 వ తేదీన కాకుండా ఆ తర్వాత చెల్లిస్తామని చెప్పడం, సర్కులర్ కూడా జారీ చేయడం, దాంతో ఇక్కడ సింగరేణిలోపే స్లిప్పులు కనిపించకపోవడంతో ఆందోళనల మొదలైందని పేర్కొన్నారు. తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం తన బాధ్యతగా సింగరేణి యాజమాన్యంతో మాట్లాడిందని, ఈ నెల మూడవ తేదీన యధావిధిగా వేతనాల చెల్లింపు కొనసాగుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడటానికి జాతీయ సంఘాల వైఫల్యమే కారణమని వారు విమర్శించారు. జాతీయ సంఘాలు అనుసరిస్తోన్న వైఖరి సరిగా లేదని, సమ్మె నోటీసు ఇచ్చేసి చంకలు గుద్దుకుని, మళ్లీ పొడిగించుకునే వ్యవహారం అంతా ఒక డ్రామా లాగ కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కోల్ ఇండియాలో వేతనాల చెల్లింపు ఆగినప్పటికీ, జాతీయ సంఘాలు ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నా కూడా, తాము యాజమాన్యంతో సంప్రదించి వేతనాల చెల్లింపు ప్రక్రియ యధావిధిగా కొనసాగించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన సెక్టార్ అధికారులు



మంచిర్యాల, అక్టోబర్ 2, (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను ఎన్నికల సెక్టార్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికా రులు రాములు, కృష్ణ, పాఠశాల ప్రధానాచార్యులు రాజు, 148 పిఎల్ఓ ఆకుల లావణ్య, 149 పిఎల్ఓ నజ్రీన్, హైమద్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం

లక్షెట్టిపేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రతి వార్డు లో సీ సీ రోడ్డు, డ్రైనేజి, విద్యుత్ అలంకరణ, ఇతర అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఖచ్చితంగా మేలు జరిగిందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వివరించారు. రైతు బంధు, రైతు భీమా, ఆసరా, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, దళిత బంధు, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు నిద్ర పట్టడం లేదని ఏద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం కేసీఆర్ మరోసారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి కి చిరునామాగా మారిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడమే తమ అభిమతమని వివరించారు. ప్రతిపక్షాల అర్థరహిత ఆరోపణలు పట్టించుకోకుండా కేవలం అభివృద్ధి, సంక్షేమం మీదనే ఎమ్మెల్యే దివాకర్ రావు దృష్టి సారించారని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్ రావు రూ.25 కోట్లతో పలు కాలనీల్లో శంకుస్థాపనలు, రూ.3 కోట్ల 25 లక్షలతో పలు పనులు ప్రారంభించారు. అదే విధంగా గోదావరి రోడ్ లో ఎలక్ట్రీషియన్, ప్లంబర్స్ అసోసియేషన్ భవన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గడికొప్పుల ఉమాదేవి కిరణ్,గోడిసేల లక్ష్మీ,రాజన్న, బీఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, నాయకులు నడిమెట్ల రాజన్న, చింత అశోక్ పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ,పసుపు బోర్డు మంజూరుపై హర్షం

- మోడీ చిత్ర పటాని కి పాలాభిషేకం

తొర్రూర్, అక్టోబర్ 02, ( మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పాలమూరు వేదికగా జరిగిన బహిరంగ సభలో తెలంగాణ ప్రజల ఆకాంక్షను సఫలం చేస్తూ ములుగులో గిరిజన యూనివర్సిటీ నిజామాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు తొర్రూర్‌లో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజెపి గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పెదగాని సోమయ్యగౌడ్ మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల మనోభావాల ను,ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు మంజూరీ చేయడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఇలవేల్పు,ఆరాధ్య దైవం అయిన సమ్మక్క–సారక్కల పుణ్య స్థలంలో మోడీ గిరిజనుల అభివృద్ధి,అభ్యున్నతి కై 900 కోట్లతో గిరిజన యూనివర్సిటీ మంజూరీ చేయడం జరిగింది అని, దీని



తో గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదువు కోవడానికి అనువుగా ఉంటుంది అని తెలిపారు.తెలంగాణ గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపేందుకు మోడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.దేశంలోనే పసుపు ఎక్కువగా పండించే రైతులు అధికంగా ఉన్న, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్‌లతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పసుపు రైతుల చిరకాల స్వప్నాన్ని మోడీ అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరు చేసి సాకారం, చేశారని, తెలిపారు. అంతర్జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ రైతులకు చాల ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలతో తెలంగాణ ప్రజలలో మోడీ పట్ల మరింత అభిమానం,గౌరవం పెరిగింది అని తెలిపారు.ప్రదానినరేంద్రమోడీ తెలంగాణ సంక్షేమం కోసం ఎలాంటి వివక్ష లేకుండ కృషి చేస్తూ అధిక నిధులు మంజూరు చేస్తూ అబివృద్ధికి తోడ్పాటు ను అందిస్తూ ఆదుకుంటుంటే రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రం మోడీపై విషం చిమ్ముతూ విద్వేషాన్ని ఎగదోస్తూ రాజకీయ పబ్బం గడుపు తున్నారు అని తెలిపారు. ప్రదాని మోడీ ప్రజలు, రైతులు, గిరిజనులు, మహిళలు, యువత, విద్యార్థులు మద్దతుగా నిలిచి తెలంగాణ కు మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు 15 వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, అలిసేరి రవిబాబు, పైండ్ల రాజేష్, జలగం రవి, గట్ల భరత్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, కొండ యాకన్నగౌడ్, గుండా సురేష్, తడి శ్రీరాం, వరుణ్, మధు, హరీష్, గణేష్, సురేష్, వినోద్, పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

- గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్, అక్టోబర్ 02, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ జయం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ పాత్ర కీలకమైనదని అన్నారు శాంతియుతంగా స్వతంత్ర పోరాటం నిర్వహించి భారతదేశానికి స్వాతంత్ర పోరాటంలో ముందు నడిచారని అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ సీజన్ 2లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించి వారిని గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలను పారిశుద్ధ్య మిత్ర సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి డీ ఈ ఉపేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతిలు మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ 154వ జయంతి వేడుకలు

- జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన



కురవి, అక్టోబర్ 02, (మనం న్యూస్): జాతి, పిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడకలను సోమవారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ' సేవ్ జర్నలిజం ' అనే నినాదంతో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యుజే (ఐజేయూ) జర్నలిస్టుల సంఘం జిల్లా దాడుల కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల అధ్యక్షులు గుంటి సురేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలాలతోపాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల మస్యలపై హామీలిచ్చి ఏండ్లు గడుస్తున్న పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల జాప్యం తగదని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్ రావు,మండల కార్యదర్శి ప్రమోద్ నాయక్, వీరన్న, బాలు నాయక్, వెంకట్ రెడ్డి, నరసయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రపు చర్చలు జరిపి అంగన్‌వాడీ టీచర్లను మోసం చేయవద్దు

- 4న చలో హైదరాబాద్
- మహాత్మా గాంధీ విగ్రహానికి అంగన్‌వాడీలు వినతి

తొర్రూరు, అక్టోబర్ 02, (మనం న్యూస్): అంగన్వాడీ ఉద్యోగులు23 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన సమ్మె చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఉందని... కెసిఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్వాడి ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి. అజయ్ సారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల హక్కుల సాధన కోసం 23వ రోజు నిరసన సమ్మెలో మహాత్మా గాంధీ సెంటర్లో అంగన్వాడి టీచర్ల డిమాండ్లను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మహాత్మా గాంధీకి అందజేయడం జరిగింది కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు, ఏఐటియుసి మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, గణపురం లక్ష్మణ్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల పేరుతో ఎందరో అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ధర్నాలు చేయడానికి ఆస్కారమే ఉండదని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ మాయమాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సమ్మెలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి భయబ్రాంతులకు గురి చేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి



చెప్పడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ నియంతృత్వ పోగడ మానుకొని అంగన్వాడీలతో చర్చలు జరిపి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు నెల వేతనం వర్తింపజేసి.. అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించలేని ఎడల అన్ని పార్టీలను ఏకం చేసి అన్ని కార్మిక సంఘాలతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. అంగన్వాడీలకు సిపిఐ,సిపిఎం నాయకులు మద్దతు: తెలిపిన పార్టీల నాయకులు అంగన్వాడీ ఉద్యోగులకు పోరాటాలకు సమస్యలు పరిష్కరించే అంతవరకు అండ దండాలు అందిస్తామని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సుకన్య, నాయకులు లలిత, పద్మారాణి, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ శైలజ, సురేఖ, సాంబలక్ష్మి, లత, ఆయాలు రామతార, సుభద్ర, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయండి



కురవి, అక్టోబర్ 02, (మనం న్యూస్): కురవి, సీరోల్ మండలాల్లో తేదీ 04.10.2023 రోజున సుమారు 20 కోట్ల వ్యయంతో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ బజ్జురి ఉమాపిచ్చిరెడ్డి, కురవి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య పిలుపునిచ్చారు. అయ్యగారిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండాకు,ప్రతి ఊరికి రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్ దక్కుతుంది అని అన్నారు. అభివృద్ధి అంటేనే రెడ్యానాయక్ అని కొనియాడారు .ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన రెడ్యానాయక్ గెలవడం ఖాయమని అన్నారు ప్రజల మద్దతు రెడ్యానాయక్‌కి సంపూర్ణంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్. బి ఆర్ ఎస్ మండల నాయకులు నూతక్కి నరసింహా రావు, కొనతం విజయ్, బాదావత్ వీరన్న, మూడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు 20 బెంచ్‌ల వితరణ



మరిపెడ, అక్టోబర్ 02, (మనం న్యూస్): మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకొని మరిపెడ పట్టణంలోని శ్రీ. రాఘవ విద్యానికేతన్ ఎస్.ఎస్.సి 1996– 97 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు అక్టోబర్ 2న 154వ గాంధీ జయంతి సందర్భంగా శ్రీ రాఘవ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు 20 సిమెంట్ బెంచ్ లను చౌరస్తాల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం వితరణ చేసినారు.ఈ సందర్భంగా వారుశ్రీ రాఘవ విద్యానికేతన్ పాఠశాల ఫౌండర్ కరస్పాండెంట్ కుదురుపాక అబ్బయ్య మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులు, రాచకొండ. రామచంద్రయ్య, రేపాల. యాదయ్య, కాలం.రవీందర్ రెడ్డి, కె. కోటిరెడ్డి, విద్యార్థులు, చలమల. సతీష్ రెడ్డి, రత్నం. భాస్కర్, షేక్. జానీ తుతుకు. ఉపేందర్, గంగారం. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు, కరస్పాండెంట్ అబ్బయ్య ఉపాధ్యాయులు, ఆ బ్యాచ్ విద్యార్థుల అందరిని అభినందించారు.

## గాంధీజీకి ఘన నివాళి అర్పించిన గ్రామసభ

- గాంధీజీ లాంటి వ్యక్తిని మనం చూడలేం
- ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి
- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ సర్పంచ్ ప్రవీణ్ రావు

పెద్దవంగర, అక్టోబర్ 02, (మనం న్యూస్): మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రవీణ్ రావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్టు గ్రామసభ తీర్మానించడం ఎంతో శుభదాయకమని అన్నారు, గ్రామంలో ప్రజలకు త్రాగడానికి నీరు కరెంటు శానిటైజేషన్, విద్య వైద్యం ఇవన్నీ సక్రమంగా చూసుకున్నప్పుడు మాత్రమే గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాన్ని ఎవరో వచ్చి అభివృద్ధి చేస్తారనే భావనలో ఉండొద్దని, కార్యదర్శి,ఎంపిటీసీ, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మరియు ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి చెంది, జిల్లాస్తాయి అవార్డులను




సాధించుకున్నామని ఇది మన అందరి గుర్తింపని అన్నారు, ఇలాంటి అరుదైన అవకాశాలు జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలకే లభించిందని అందులో మనం ఒకటిగా ఉన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. శ్రీనివాస్ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, కేశబోయిన రామరాజు, పల్లె రేణుక మల్లేష్, దుర్గ మంజుల, పంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి, కోఆప్షన్ సభ్యులు తంగళ్ళపల్లి శేఖరయ్య, పల్లె దావఖాన వైద్యులు నాగరాజు, ఆశా వర్కర్ రజిత, కారోబార్ పరుశరాములు, గ్రామ సీనియర్ నాయకులు ముత్తినేని మల్లయ్య, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, పాక అనిల్ కుమార్, బండ కొమురయ్య, బారాజు రామ్మూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



మరిపెడ అక్టోబర్ 02, (మనంన్యూస్): ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ విద్యార్థుల కోసం పాదయాత్రలో జీవియాత్రలు పోరాటాలు చేయడం వలన ప్రభుత్వం స్పందించి ఈరోజు మరిపెడ బీసీ బాయ్స్ బీసీ గరల్స్ హాస్టల్ విద్యార్థులకు కార్పెట్ బెడ్ షీట్స్ నోట్ బుక్స్ ప్లేట్స్ విద్యార్థులకు జిల్లా అధికారి నరసింహ స్వామి ఎస్ఎఫ్ఐ వీరబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది జిల్లా డిబిసిడిఓ నరసింహస్వామి మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండాలి విద్యార్థులకు మెంటల్ వాటర్ పంపిణీ చేయాలి బ్లీచింగ్ పౌడర్ చల్లాలి హాస్టల్ పర్యావరణంలో విష జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదు డిబిసిడిఈఓ నరసింహ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నరసింహస్వామి మాట్లాడుతూ అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ జనరల్ నాలెడ్జి మీద దృష్టి పెట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉమామహేశ్వర్ విద్యార్థులు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

మహబూబాబాద్, అక్టోబర్ 02, (మనం న్యూస్): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జి. వంశీ నాయక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక కిరణ్ సాయి అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య పాల్గొని భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, మాజీఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయక్,ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారీ,జిల్లా ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మి నారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాస్,దన్నసరి ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ పిట్టల నవీన్, సీనియర్ నాయకులు ఎండి హరున్, చాంద్, భాస్కర్, అరుణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ భరత్ నాయక్ హసేన్ కార్తీక్



రామ్ కుమార్ కోదండపాణి ఎండి సమీర్ ఫారుక్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని మండలాల నుండి విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు.

## గేదెల అపహరణపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కురవి, అక్టోబర్ 02, (మనం న్యూస్): సీరోలు మండలంలోని కొత్తూరు (సీ) గ్రామానికి చెందిన వీరిశెట్టి వెంకటయ్యకు సంబంధించిన ఆరు శాల్తిల గొడి గేదలను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి అపహరించకపోయినట్లు సీరోలు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. గత 20 రోజుల క్రితం కురవి మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన రైతు వద్ద రూ. మూడు లక్షల రూపాయల వ్యయంతో ఆరు శాల్తీల గొడు గేదెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రోజు మాదిరిగానే ఉదయం నుండి సాయంత్రం వరకు పంట క్షేత్రంలో గేదెలను మేపుకొని సాయంత్రం తన షెడ్డులో గేదెలను కట్టేయగా గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి టాటా ఏసీ వాహనం ద్వారా గేదెలను అపహరించకపోయినట్లు ఆయన ఫిర్యాదులు పేర్కొన్నారు.

బాధితుడి ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరోల్ ఎస్సార మాదేవి తెలిపారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం

- నల్ల దుస్తులతో నిరసన, సంఘీభావం తెలిపిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ సర్పంచ్ ప్రవీణ్ రావు,

పెద్దవంగర, అక్టోబర్ 02, (మనం న్యూస్): అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ వడ్డెకొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు సంఘీభావం తెలిపారు, సోమవారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేశారు,అంగన్వాడి ఉద్యోగస్తులు చేస్తున్న నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా సంఘీభావం తెలిపిన స్థానిక సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అది అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు, అంగన్వాడి ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కింద ఐదు లక్షల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ వర్కర్లు గ్రామాలలో నిరంతరం ఏదో ఒక రకంగా ప్రభుత్వ పరంగా పని చేయించుకుం టున్నారు తప్ప వారికి సరైన జీతం ఇవ్వకపోవడం దుర్మార్గ మని ఇకనైనా వాళ్ళు చేస్తున్న సేవను గుర్తించి వారి డిమాండ్లను సత్వరమే నెరవేర్చాలని ప్ర భుత్వాన్ని కోరారు, ఈ కార్యక్ర మంలో వార్డు స భ్యులు చిలుసాని మల్లేష్, యూత్ నాయకులు పాక అనిల్ కుమార్, అంగన్వాడీ సభ్యులు పి.స్వరూప, అంబికా, ఝాన్సీ, సుకన్య, వెంకటలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మిమిక్రీ కళాకారుడు దయాకర్ స్వామికి డాక్టరేట్

- 15 రాష్ట్రీయ, 3 జాతీయ అవార్డులు




ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆపిల్ ఎ మోషన్ హోసూరు యూనివర్సిటీ వారు తమిళనాడు ప్రభుత్వము నుండి డాక్టరేట్ అవార్డును అందజేశారని మిమిక్రీ కళాకారుడు డాక్టర్ దామెర దయాకర్ స్వామి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఇష్టంగా స్వయంగా సాధన చేసి మిమిక్రీ కళను ప్రప్రదమంగా 10వ తరగతిలో ప్రారంభించి ఉపాధ్యాయుల ద్వారా ప్రోత్సాహాన్నీ, మన్ననలను పొందానని తెలిపారు. డాక్టర్ వేణుమాధవ్ చేస్తున్న మిమిక్రీని చూస్తూ. స్వీయ సాధనచేసి రాష్ట్రస్థాయిలో 15 అవార్డులు, జాతీయస్థాయిలో మూడు అవార్డులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మిమిక్రీ కళకు పూర్తిస్థాయి సమయం కేటాయించి ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలను సైతం పక్కనపెట్టి మిమిక్రీని సాధన చేశానని తెలిపారు. కానీ నేడు కళాకారులకు ప్రోత్సాహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఉన్నత స్థాయిలో గుర్తింపు రావడంలేదని, ప్రతిభగల కళాకారులను గుర్తించి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో భోగాగిరి, వనం అప్పాజీ, వడ్డే రామారావు పాల్గొన్నారు.

## గాంధీజీ భావాలు ఎందరికో స్ఫూర్తి


- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



ఖమ్మం, అక్టోబర్ 02, (మనం బ్యూరో): గాంధీజీ ఆలోచనలు. భావాలు. సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చెర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తన సిద్ధాంత బలంతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చారన్నారు. ఆయన పోరాట పంథా వినూత్నమైనదని కొనియాడారు. అహింస అనే ఆయుధంతో సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి పోరాట రూపాలతో ఆయన యుద్ధం చేశారన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను మరోసారి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అదే విధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు నివాళ్లు అర్పించారు.

## పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

- పారా సాయి ఉదయ్ కిరణ్ యూత్ సభ్యులు



ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఖమ్మం నగరానికి చెందిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని యూత్ సభ్యులు సుమారు 200 మంది పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకునికి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే బ్యాక్ లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేస్తామన్నారు. పార్టీలో చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని అనుచరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువకులందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ సభ్యులు పొంగులేటిని భారీ గజమాలలతో ఘనంగా సత్కరించారు.

## జాతిపితకు మంత్రి పువ్వాడ ఘన నివాళి

ఖమ్మం, అక్టోబర్ 02 (మనం బ్యూరో): భారత జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం త్రీ టౌన్ గాంధీ చౌక్ నందు గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల స్వేచ్ఛావాయువుల కోసం గాంధీజీ చేసిన అలుపెరగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. అహింసా మార్గంలో దేన్నైనా జయించవచ్చని నిరూపించిన గాంధేయ మార్గంలోనే కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య కాంక్షకు అనుగుణంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని, మహాత్ముడి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా పల్లెలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నామని మంత్రి అన్నారు. వారు చూపిన మార్గంలో పయనించి, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రా జ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీర జ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వా మి, అధికారులు, పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

- నియోజకవర్గంలో 4 వేల మందికి ఇళ్ల నిర్మాణం
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభం



ఖమ్మం, అక్టోబర్ 02, (మనం బ్యూరో): పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని, గృహలక్ష్మి కింద 4 వేల మందికి ఇళ్లు ఇవ్వనున్నామని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. తొలుత ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 15, 27, 28వ డివిజన్లలో రూ. 16.90 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ అల్లీపురంలో రూ.9.89 కోట్లతో నిర్మించిన 168 డబుల్ బెడ్ రూం ఇళ్ల, రూ. 2 కోట్ల ఎస్ఎఫ్సి నిధులతో నిర్మించిన అధునాతన వైకుంఠధామం, రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 ఓఠి విద్యుత్ సబ్ స్టేషన్‌లను



మంత్రి ప్రారంభించారు. రూ.90లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ఆయన ప్రారంభించారు. పుట్టకోటలో రూ.50లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 27వ డివిజన్‌లో రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 28వ డివిజన్‌లో రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బతకాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏదో ఓ ఇంటికి ఇంత డబ్బు, మెటీరియల్ ఇచ్చి చేతులు దులుపుకోకుండా, ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం పెంచే విధంగా ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించిందన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని ఆయన తెలిపారు. లబ్ధిదారులతో కలిసి ఇండ్ల ప్రవేశం చేయడం, పాలు పొంగించడం అనందంగా ఉందన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా ఉన్నదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నదన్నారు. దీనికి అదనంగా సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి మంజూరు కాగా, మరో వెయ్యి మందికి కూడా పథకం వర్తింపజేసి, మొత్తం నాలుగు వేల మందికి మంజూరు పత్రాలు అందజేశామని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తుందని, తద్వారా రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు వచ్చి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని మంత్రి తెలిపారు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో దాదాపు రూ. 13 కోట్లకుపైగా కేవలం రోడ్లు, సీసీ డ్రెయిన్లు ఇతర మౌలిక సదుపాయాల కోసమే నిధులు మంజూరు చేసి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో అల్లిపురం ప్రాంత చిరకాల కోరిక నెరవే రిందన్నారు. లో వోల్టేజ్, విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానిక డివిజన్‌లోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. అంతిమ సంస్కారం ఘనంగా ఉండాలని రూ. 2 కోట్లతో అన్ని వసతులతో వైకుంఠదామం నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్‌లు రావూరి కరుణ సైదు బాబు, పగడాల శ్రీవిద్య, గజ్జెల లక్ష్మి వెంకన్న, విద్యుత్ ఎస్ఈ సురేందర్, ఆర్ అండ్ బి ఈఈ శ్యాం ప్రసాద్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్ సిహెచ్. స్వామి, ఎఫ్ ఎస్సీఎస్ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి

- బిఆర్ఎస్ శ్రేణులకు ఎంపీ నామ పిలుపు



వైరా, అక్టోబర్ 02, (మనం న్యూస్): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను గెలిపించాలని ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైరా మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కమ్మ వారి కళ్యాణ మండపం లో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,వైరా నియోజకవర్గ బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్డు వద్ద బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ ర్యాలీతో కమ్మ వారి కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావుకు, విలాసాగరం మౌనిక, పసుపులేటి దుర్గా, గుడిమెట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు హారతి తో స్వాగతం పలికి నుదుటిన కుంకుమ దిద్దారు. ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. దశాబ్దాల కాలంగా వెనకబడిన తెలంగాణ ప్రాంతాన్ని హరిత తెలంగాణగా మార్చారని, లక్షల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపారని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ను దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. కొన్ని జాతీయ పార్టీలు గ్యారంటీ పథకాల పేరుతో ప్రజల్ని మోసం చేసేందుకు వస్తున్నాయని, వాటి మాటలు నమ్మవద్దని, ప్రజలు గుర్తుంచు కోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్యారంటీ లేని పార్టీ లకు బుద్ధి చెప్పాలని అన్నారు. బాణోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన సర్వే ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు టికెట్ ఇచ్చారని, ఈ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, నా బావగారైన ఎమ్మెల్యే రాముల నాయక్ శ్రీకృష్ణుడు లాంటివాడని, నేను అర్జునుడిగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఇద్దరం ప్రజల కోసం పని చేస్తామని, నేను ఎప్పటికీ ముక్కు సూటిగానే మాట్లాడతానని, కొందరికి నచ్చకపోవచ్చు నిజాలను నిర్భయంగా మాట్లాడతానని, తనను ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. మదన్ లాల్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు,వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, జడ్పీటీసీ నంబరి కనక దుర్గా, ఎంపీపీ పావని, మార్కెట్ ఛైర్మన్ పసుపులేటి మోహన్ రావు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు ,మునిసిపాలిటీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, మాదినేని ప్రసాద్, కొత్తాపార్టీ వెంకటేశ్వరరావు, దొంతేబోయన వెంకటేశ్వర్లు,కౌన్సిలర్‌లూ వనమా విశ్వేశ్వరావు, డాక్టర్ కొటయ్య, మారికంటి డెడి కుమారి, మాదినేని సునీత ప్రసాద్, ఎదునురి పద్మజా, దారెర్లి పవిత్ర కుమారి, వనమా చిన్ని, డాక్టర్ పెరుమళ్ళ క్రిష్ణమూర్తి, ఎదునురి శ్రీనివాస్ రావు, మరికంటి శివ, అదురి ప్రేమ్ కుమార్, దోంతేబోయన గోపి, దేవ రాజు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం సత్తా చాటి... గులాబీ పార్టీని తుంచేద్దాం...!


- కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పని చేద్దాం
- పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- రూరల్ మండల ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశం



ఖమ్మంరూరల్, అక్టోబర్ 02, (మనం న్యూస్) : హస్తం సత్తా చాటి. గులాబీ పార్టీని తుంచేద్దామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, మద్దులపల్లి, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, వెంకటగిరి తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాత, కొత్త కాంగ్రెస్ అనే తేడా ఉండొద్దని మనమందరం కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దామన్నారు. బీఆర్ఎస్ ఓటమే మనందరి అంతిమ లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు. అభ్యర్థి ఎవరైనా వారి గెలుపునకు మనం కృషి చేయాలని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుదామని పేర్కొన్నారు. తమ్మినేని నవీన్, నల్లపునేని అప్పారావు, యలసాని శివా రెడ్డి, శ్రీనివాస్, బైరు హరినాథ్ బాబు, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని తదితర ముఖ్యనాయకులను కలిశారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, కర్లపూడి భద్రకాళి తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర గొప్పది

- డా.కావ్యచంద్ యలమూడి కావ్య హాస్పిటల్స్




ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్): ఖమ్మంలో స్టేషన్ రోడ్‌లో కావ్య హాస్పిటల్స్‌లో సోమవారం పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్‌లో గాలా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతిని పురస్కరించుకొని డా.కావ్యచంద్ యలమూడి, రవీందర్ యలమూడి, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ పులిపాటి ప్రసాద్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, వారి త్యాగం మరువలేనిదని శాంతి, అహింస అనే మార్గంను ఎంచుకొని దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమందిని భాగస్వామ్యం చేసి పోరాటం చేశారని గుర్తు చేశారు. గాంధీ చేసిన పోరాట త్యాగ ఫలితం మూలంగానే జాతిపితగా పేరుపొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ లక్ష్యాలను ఐక్యంగా రక్షించుకోవాలి

- బిజెపి విధానాలతో సామాజిక న్యాయం సమాధి
- కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్




ఖమ్మం, అక్టోబర్ 02, (మనం న్యూస్) : దేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నలలోని బిజెపి సర్కార్ ప్రయత్నిస్తుందని ఆ కుట్రలను ప్రతిఘటించి రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత బస్టాండ్ ఎదురుగా చర్మకారుల అడ్డాలోని కెవిపిఎస్ స్థూపం వద్ద, మరియు త్రీ టౌన్ ప్రాంతంలో పంపింగ్ వెల్ రోడ్‌లోని మూడు బొమ్మల సెంటర్ లో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ 25వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా కెవిపిఎస్ జెండాలను వారు ఎగురవేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీల చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలలో మనోహర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం 1998 అక్టోబర్ 02న కెవిపిఎస్ ఓ చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కులవివక్ష, అంటరానితనంపై వేలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి దశల వారి పోరాటాలు నిర్మించి జస్టిస్ పున్నయ్య సారథ్యంలోని ఎస్సీఎస్టీ కమిషన్‌ను సాధించిందన్నారు. దళిత గిరిజనులు 30 శాతం వరకు ఉండగా కేవలం 4 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తున్న తరుణంలో 2004 నుండి 2013 వరకు దశల వారి పోరాటాలు, 2011లో జిల్లావ్యాప్తంగా ఆనాటి సంఘం జిల్లా గౌరాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం గారి నాయకత్వంలో 30 మంది బృందంతో జిల్లా మొత్తం 76 రోజులపాటు సామాజిక చైతన్య సైకిల్ యాత్ర 2600 కి.మీ లు, 623 గ్రామాల్లో పర్యటించి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో దళిత గిరిజనులకు నిధులు సమకూర్చే విధంగా ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు. దళితుల శవాలను పూడ్చుకోవటానికి స్థలం లేనప్పుడు శవపేటికలతో దశల వారి ఉద్యమం చేసి ప్రతి దళిత వాడకు రెండెకరాల ప్రభుత్వ భూమి స్మశాన స్థలం కోసం కేటాయించే విధంగా జీవో నెంబర్ 1235ను సాధించిందన్నారు. దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో నెంబర్ 342 ను కెవిపిఎస్ పోరాడి సాధించిందన్నారు. కులాంతర వివాహాల ప్రోత్సాహానికి జీవో నెంబర్ 12 ప్రకారం 2.50లక్షల రూ. లు చెల్లించే విధంగా కేవీపీఎస్ పోరాడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ సమరశీలంగా పోరాడిందన్నారు.కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రెట్లు దాడులు పెరిగాయన్నారు గోరక్షక దళాల పేరిట ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ శక్తులు పలుచోట్ల దళితులను హత్యగావించిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు రాకుండా నీతి అయోగ్ అనే ముసుగును ధరించిందన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి 2018లో బిజెపి సర్కారు పలుకుట్రలు చేసిందన్నారు. ప్రజాగ్రహంతో ప్రతిఘటించడం వల్ల బిజెపి తోక ముడిచిందన్నారు. నేడు రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి ఆర్ఎస్ఎస్ కుట్ర పన్ని ప్రాచీన భారత రాజ్యాంగం మనుస్మృతిని తీసుకొచ్చి ప్రజలను మధ్యయుగాల కాలంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మడం ద్వారా రిజర్వేషన్లు రద్దు కాబడి సామాజిక న్యాయం సమాధిచేయబడుతుందన్నారుబిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపైన దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని వీటిని అరికట్టకుండా వీటిని ప్రోత్సహించే సిద్ధాంత భూమిక బిజెపి విధానంలోనే ఉందన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు సామాజిక న్యాయాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నేటితరంపైన ఉందన్నారు.ఈ ఆవిర్భావ వేడుకల్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, సంఘం టూ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు నకరికంటి చిరంజీవి, బోట్ల సాగర్, త్రీ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు పోతురాజు జార్జి, మాగి భద్రయ్య, నాయకులు గోరెముచ్చు శాంతయ్య, ఏ. వీరస్వామి, ఎస్.బాలరాజు, తిర్మల్ రావు, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌మార్ట్‌లో విద్యుత్ షాక్‌తో చిన్నారి మృతి

- ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు
- రాళ్ల దాడి.. స్తంభించిన ట్రాఫిక్

నిజామాబాద్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : ఎన్ మార్ట్‌కు షాపింగ్ కోసం వెళ్ళిన ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. మార్ట్‌లో ఫ్రిడ్జ్ షాక్ తగలడంతో నాలుగేళ్ల చిన్నారి మృతి చెందింది. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్‌లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం నవీపేట్‌కు చెందిన రాజశేఖర్ భార్య సంయుక్త వారి నాలుగేళ్ల కూతురు రిషిత తో కలిసి నందిపేట్ లోని ఎన్ మార్ట్‌లో షాపింగ్ కోసం వెళ్ళారు. కుటుంబ సభ్యులు షాపింగ్ చేస్తున్న సమయంలో నాలుగేళ్ల చిన్నారి రిషిత రిఫ్రిజిరేటర్ డోర్ ఓపెన్ చేయబోయింది. ఈ క్రమంలో చిన్నారి విద్యుత్ షాక్ కు గురైంది. ఇది గుర్తించిన కుటుంబ సభ్యులు చిన్నారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పాపను పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఎన్ మార్ట్ ఎదుట ఆందోళనకు దిగారు. మార్ట్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే పాప మృతి చెందిందని కుటుంబ సభ్యులు వెల్లడిస్తున్నారు. యజమానులపై చర్యలు తీసుకోవాలని మార్ట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మార్ట్ యాజమాన్యం స్పందించకపోవడంతో రాళ్లతో దాడికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ధర్నాతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మార్ట్ లోని సీసీ కెమెరాలను పరిశీలించగా విద్యుత్ షాక్ తోనే మృతి చెందిందని పోలీసులు సైతం నిర్ధారించారు.





## మంత్రి వేముల ఎన్నికల ఖర్చు కోసం చిన్నారి విరాళం

- కిడ్డీ బ్యాంకు నుంచి రూ.3,840 అందించిన కృతిక



నిజామాబాద్, అక్టోబర్ 02. (మనం న్యూస్) : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపైనున్న అభిమానంతో ఓ చిన్నారి తాను దాచుకున్న డబ్బును ఎన్నికల ఖర్చు కోసమని విరాళంగా అందించింది. ఏర్గట్ల మండలం నాగేంద్ర నగర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు కృష్ణ కుమార్తె చిన్నారి కృతిక తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న 3వేల84౦ రూపాయలను మంత్రికి విరాళంగా అందజేసింది. చిన్నారి కృతిక అభిమానానికి మంత్రముగ్ధుడైన మంత్రి చిన్నారిని అభినందించారు. కల్మషంలేని చిన్నారి తనపై ఇంత అభిమానం చూపడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.

## చుక్ చుక్ చుక్

- నిజమైన స్వప్నం
- నేడు అధికారికంగా పట్టాలెక్కనున్న ట్రైన్
- సిద్దిపేట నుండి సికింద్రాబాద్‌కు
- మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం



సిద్దిపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధి : సిద్దిపేట ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఒకప్పుడు రైలును చూసేందుకు ఖాజీపేట, సికింద్రాబాద్‌లకు వెళ్లిన ప్రజలు ఇక నుండి ఎంచక్కా రైలెక్కి కావాల్సిన చోటుకు చేరుకోబోతున్నారు. దశాబ్దాల ఎన్నికల హామీగా మిగిలిన రైలు కల నేడు నిజం కాబోతుంది. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో మనోహరాబాద్ నుండి సిద్దిపేట మీదుగా రైలు మార్గానికి అనుమతులు తీసుకురాగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన వాటాను ప్రస్తుత ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ మంజూరీ చేయగా మంత్రి హరీష్‌రావు నిరంతర పర్యవేక్షణ, భూ సేకరణలో సమస్యల పరిష్కారం, ల్యాండ్ అక్విజిషన్ వంటి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించడం మూలంగా శరవేగంగా రైల్వే పనులు కొనసాగాయి. మంగళవారంనాడు సిద్దిపేట రైల్వే స్టేషన్ నుండి అధికారికంగా రియల్ రైలు హైదరాబాద్‌కు చుకుబుకు అంటూ బయల్దేరనుంది. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రైలును అధికారికంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు.

### ప్రయాణీకుల తాకిడి

తొలిసారిగా సిద్దిపేట నుండి హైదరాబాద్‌కు రియల్ రైలు నడుస్తుండడంతో మొదటిసారి ఎక్కి అనుభూతిని పొందాలనే ఉద్దేశంతో సిద్దిపేట జనం ఆ అవకాశాన్ని దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. తొలి మధుర క్షణాలను జీవిత కాల జ్ఞాపకాలుగా మలుచుకునేందుకు మొదటి రైలులోనే తమ ప్రయాణాన్ని కొనసాగించేందుకునేందుకు సోమవారం మధ్యాహ్నం నుండే సిద్దిపేట రైల్వే స్టేషన్‌లో టికెట్లు కొనుక్కునేందుకు క్యూలో నిల్చోవడం కనిపించింది. ఏది ఏమైనా సిద్దిపేట ప్రజల దశాబ్దాల స్వప్న సాకారం అయినందున ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



నిజామాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 02. (మనం న్యూస్) : గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్‌లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గాన్ని ఎంచుకుని, అలుపెరుగని పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు. అన్ని కులాలు, మతాలు, అన్ని వర్గాల వారిని ఏకతాటిపైకి చేర్చి అహింసా పద్ధతిలోనే ఆంగ్లేయులతో పోరాడారని గుర్తు చేశారు. మహాత్ముడు చూపిన అహింసా మార్గం అన్ని కాలాలకు, అన్ని తరాల వారికి ఆదర్శం, అనుసరణీయమని అన్నారు. నగర మేయర్ దండు నీతూకిరణ్ మాట్లాడుతూ, అహింసా, సత్యాగ్రహంను ఆయుధంగా మల్చుకుని భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లిన ఆదర్శనీయులు మహాత్మా గాంధీ అన్నారు. అహింసా మార్గంలోనే సుదీర్ఘ పోరాటం చేసి ఆంగ్లేయులను పారద్రోలి దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించి పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా

- ఊరూరా బెల్టు షాపులతో నిరుపేదల బతుకులు ఛిద్రం చేస్తున్న బిఆర్ఎస్
- గాంధీజీ ఆశయాలు నెరవేర్చడమంటే బెల్టు షాపులు తెరవడమా?
- కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ : తెలంగాణ సాధించుకున్న తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఊరూరా బెల్టు షాపులు తెరిచి మహిళల ఉసురు తీస్తుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అంటే బెల్టు షాపులు తెరవడమేనా అంటూ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీ జయంతి సందర్భంగా తొగుట మండల కేంద్రంలో సోమవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏ గ్రామంలో చూసినా విచ్చలవిడిగా బెల్టు షాపులు తెరిచి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు ఛిద్రం చేస్తున్న సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని, బంగారు తెలంగాణలో అర్ధరాత్రి పాలు దొరకవు కానీ మద్యం మాత్రం విరివిగా లభిస్తుందన్నారు. క్వాటర్ సీసా దొరకడానికి పగలు, రాత్రి తేడా లేదని, బెల్టు షాపులను తలుపులు బార్లా తెరిచి ఉంచుతుఆన్నరని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో మద్యానికి బానిసైన వ్యసనపరులు మహిళల తాళిబొట్టు అమ్ముకొనే దుస్థితి నెకలొందని, దేశానికి దిశ దశ చూపాల్సిన నేటి యువత మద్యం మత్తులో మునిగి తేలేలా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇదేనా సీఎం కేసీఆర్ చెప్పిన బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. ప్రజల బతుకులను మద్యం మత్తులో చిత్తు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాల్సిన రోజులు దగ్గరడప్డాయని, మహిళలు కేసీఆర్ ప్రభుత్వంపై విసిగి వేసారిపోయారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు మహిపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్‌రెడ్డి, కాసర్ల నర్సింలు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డికి బిఆర్ఎస్ భారీ ఆఫర్!

- పార్టీ జిల్లా అధ్యక్ష పదవి...!
- మెదక్ ఎంపి టికెట్ కూడా ...!
- పద్మ గెలుపే లక్ష్యంగా హరీష్ పావులు
- మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలకు బదులివ్వడానికి ట్రబుల్‌షూటర్ మాస్టర్ ప్లాన్
- మేమే గెలుస్తామంటున్న పద్మారెడ్డి



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ : ఎన్నో రాజకీయ పరిణామాలు. రాజీనా మాలతో మెదక్ రాజకీయం రోజురోజుకు హాట్ టాపిక్‌గా మారుతుంది. ఈ నేపథ్యంలో మైనంప ల్లి హరోహిత్‌కు మెదక్ నుండి పోటీకి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఓకే చెప్పడంతో మెదక్ డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆ పార్టీకి రాజీనా మా చేసిన విషయం తెలిసిందే. పది సంవత్సరాల పాటు ప్రతి కార్యకర్త కష్టసుఖాలను పంచుకుంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన తనను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించలేదనే ఆవేదనతో తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారీ షాక్ ఇచ్చారు. ఈ క్రమంలోనే తిరుపతిరెడ్డికి అధికార టీఆర్ఎస్ పార్టీ భారీ ఆఫర్ ఇచ్చినట్లు జిల్లా వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్ పార్టీలోకి వస్తే జిల్లా అధ్యక్ష పదవితోపాటు మెదక్ ఎంపి టికెట్ కూడా ఆఫర్ చేసినట్లు ప్రచారంసాగుతోంది. మెదక్‌లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లా మంత్రి హరీష్ రావు రంగంలోకి దిగాడు. మంత్రి హరీష్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడానికి తిరుపతిరెడ్డికి భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా గత నెల రోజుల క్రితం మైనంపల్లి హనుమంతరావు మెదక్ అసెంబ్లీ స్థానంపై, హరీష్‌రావుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్‌రావు మైనంపల్లి వ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చేందుకు పద్మాదేవేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ ప్రణాళికలు వేస్తున్నట్లు స్పష్టమవుతుంది. నోటిదాకా వచ్చిన మెతుకులు చేజారిపోయినట్లు తనకే వస్తుందని ఆశించిన మెదక్ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మైనంపల్లి రోహిత్‌కు ఓకే చెప్పడంతో తీవ్ర నిరాశకు గురైన తిరుపతిరెడ్డి ఎలాగైనా మైనంపల్లి కుటుంబానికి వ్యతిరే కంగా పని చేయాలని నిర్ణయించుకొని అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరడమే సరైన నిర్ణయంగా భావించినట్లు తెలుస్తుంది. ఈ మేరకే బిఆర్ఎస్‌తో సంప్రదింపులు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తుంది. ఏదేమైనా రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గంలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

## జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

- నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

కొండపాక, అక్టోబర్ 02, మనం న్యూస్ : మీడియాపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని, జాతీయ మీడియా రక్షణ చట్టం తీసుకురావాలని, జాతీయ మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేసి అక్రిడేషన్ కార్డులు ఉన్న వారందరికీ రైల్వే పాస్‌లు అందించాలని డిమాండ్ చేస్తూ కొండపాక జర్నలిస్టులు నిరసన తెలిపారు. కొండపాక మండల జర్నలిస్టుల అధ్యక్షులు నిమ్మ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మీడియాపై ఉన్న ఆంక్షలు తొలగించాలని, వివిధ ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

- బీజేపితోనే రైల్వేస్టేషన్ సాధ్యమైందన్న బీజేపి నాయకులు



కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ : బీజేపి కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు దండ్యాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి కొమురవెల్లిలో పాలాభిషేకం నిర్వహించారు. సిద్దిపేటకు రైలు రావడంలో భాగంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద స్టేషన్ నిర్మాణం, హాల్టింగ్ సదుపాయం కేవలం బీజేపి పార్టీతోనే సాధ్యమైందన్నారు. ఈ మేరకు సోమవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేష్ యాదవ్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేష్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి ఎంతో సుదూర ప్రాంతాల నుండి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు ఇతర రాష్ట్రాల నుండి కూడా స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తుంటారన్నారు. ఈ ప్రాంతంపై కేంద్ర బీజేపి సర్కార్ దృష్టి సారించి కొమురవెల్లిలో భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల జనరల్ సెక్రటరీ బొడుగం కృష్ణారెడ్డి, కొమురవెల్లి మండల ఉపాధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి, గన్నెబోయిన శ్రీనివాస్, సనాది కర్ణాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌జనగామ తిరుపతి, దళిత మోర్చ మండల అధ్యక్షులు బ్రాహ్మణపల్లి బాబు, కటకం అమరేందర్, శివకుమార్, సందీప్, హరికృష్ణ, అనిల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

- మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఇవ్వాలంటున్న కిష్టంపేట గ్రామస్తులు



కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ : మండలంలోని కిష్టంపేట గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్ష నాయకులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు నిరూపిస్తే గోషిగొంగడి ధరించి జీవితాంతం తిరుగుతానన్నారు. ఎంపిలుగా ఉన్న రేవంత్‌రెడ్డి కిషన్‌రెడ్డిలు దమ్ము, ధైర్యం ఉంటే దేశంలో రాష్ట్రానికిరావాల్సిన 94 వేల కోట్లు తీసుకురావాలన్నారు. కిషన్‌రెడ్డికి సోయి ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెకుటల్లో దేనికి జాతీయ హోదా ఇస్తారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుబంధు, పెన్షన్, కళ్యాణలక్ష్మి, రైతుబీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి తొమ్మిదేళ్లుగా అభివృద్ధి చేయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలువేరు సిద్దప్ప, ఎంపిపి తలారి కీర్తన, చేర్యాల ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మల్లన్న ఆలయ మాజీ ఛైర్మన్ గీస బిక్షపతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సిద్ది కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



వరంగల్, అక్టోబర్ 02, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రైం డిసిపి దాసరి మురళీధర్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందసర్భంగా గాంధీకి నివాళ్లు అర్పించిన వారిలో సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్ డిసిపిలు అబ్దుల్ బారి, రవీందర్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్, సురేష్ కుమార్, ఏసిపిలు, ఆర్‌లు, ఇన్స్పెక్టర్లుతోపాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# బీజేపీ బిగ్ స్కెచ్

(మొదటిపేజీ తరువాయి)




పసుపు రైతులతో కలిసి ఎంపీ అర్వింద్ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్‌లో నిర్వహించే ఇందూరు ప్రజాగర్జన సభలో పాల్గొననున్నారు. త్వరలోనే నిర్మల్, కరీంనగర్‌లలో ప్రధానమంత్రి సభలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకత్వం చెబుతోంది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ రెడీ అవుతోంది. మరింత మంది జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది.

### పసుపు బోర్డుతో ఫుల్ జోష్

మహబూబ్ నగర్ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పసుపుబోర్డు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం, ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు బీజేపీ క్యాడర్‌లో కొత్త జోష్ నింపాయి. పసుపుబోర్డు విషయంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారానికి బ్రేక్ పడింది. నిజామాబాద్‌లో ఇవాళ రైతులు పెద్ద ఎత్తున పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంచుకొంటూ.. పసుపు చల్లుకొంటూ సంబరరాలు చేసుకున్నారు. అటు ములుగు జిల్లాల్లోనూ ట్రైబల్ వర్సిటీ ఏర్పాటుపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.



### జాతీయ నేతల పర్యటనలు

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న హైదరాబాద్ వస్తున్నారు. ఎన్నికలకు సన్నద్ధం చేయడంతోపాటు గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడమే లక్ష్యంగా ఆయన పర్యటన సాగనుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నిర్మల్, కరీంనగర్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. 10 వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణకు చుట్టుపక్కల ఉన్న కర్నాటక, మహారాష్ట్ర, ఏపీకి చెందిన పార్టీ జాతీయ నాయకులను, ఎంపీలు, ఎమ్మెల్యేలను రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రచారం చేయించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు.. వాటిలో కేంద్ర వాటాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తోంది.

### బీఆర్ఎస్‌పై విమర్శల దాడి

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టే చర్యలకూ త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. సీఎం కేసీఆర్‌పై.. సర్కారు అవినీతిపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించేందుకు ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అస్త్రాలు సిద్ధం చేసకున్నది.

### అమిత్ షాకు రిపోర్ట్ కార్డ్

తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, చేపట్టిన కార్యక్రమాలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి సోమవారం ఉదయం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు రిపోర్ట్ కార్డు సమర్పించారు. గెలుపు కోసం ప్లాన్ చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

## వారి కలలను నెరవేర్చేందుకు కృషి చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)



పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆయనకు నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 7.30 గంటలకు రాజ్‌ఘాట్‌కు చేరుకుని బాపు సమాధి వద్ద నివాళులు అర్పించారు. అంతకుముందు.. ప్రధాని మోడీ గాంధీ జయంతిని పురస్కరించుకుని ట్వీట్ చేశారు. ''గాంధీ జయంతి ప్రత్యేక సందర్భంలో నేను మహాత్మా గాంధీకి నమస్కరిస్తున్నాను. ఆయన నిత్య బోధనలు మన మార్గాన్ని ప్రకాశింపజేస్తూనే ఉన్నాయి. మహాత్మా గాంధీ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఐక్యత, కరుణ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి మొత్తం మానవాళిని ప్రేరేపిస్తుంది. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం. అతని ఆలోచనలు ప్రతి యువకుడికి అతను కలలుగన్న మార్పునకు కారకునిగా, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది.'' అంటూ మోడీ ట్వీట్ చేశారు. అంతేకాకుండా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా విజయ్ ఘాట్ వద్ద ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. అంతకుముందు ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ''లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ.. ఆయన సరళత, దేశం పట్ల అంకితభావం.. 'జై జవాన్, జై కిసాన్' ఐకానిక్ పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తుంది.. తరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతదేశం పురోగతి పట్ల అతని అచంచలమైన నిబద్ధత, సవాళ్ల సమయంలో అతని నాయకత్వం ఆదర్శప్రాయంగా నిలిచాయి. బలమైన భారతదేశం కోసం ఆయన దార్శనికతను సాకారం చేసుకోవడానికి మనం ఎల్లప్పుడూ కషి చేద్దాం.'' అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీతోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు ఆదివారం దేశవ్యాప్తంగా క్లీన్‌నెస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రులు, అధికారులు పాల్గొని వీధులను శుభ్రం చేశారు. 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్‌లోని ఇటీవలి ఎపిసోడ్‌లో అక్టోబర్ 1 న పౌరులందరూ 'స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ (స్వచ్ఛంద కార్మికులు)' చేయాలని మోడీ విజ్ఞప్తి చేశారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఇది 'స్వచ్ఛంజలి' అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడీ కూడా పాల్గొన్నారు.



## బీహార్‌లో ఓబీసీ, ఈబీసీలే 63శాతం..

- కులగణన సర్వేలో వెల్లడి

పట్నా, అక్టోబర్ 2 : బిహార్లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బిహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఓబీసీ వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్ కులాల జనాభా 19.7 శాతం, షెడ్యూల్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందినవారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్రం ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గత ఏడాది జూన్లో ప్రకటించారు. ఈ ఏడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది. రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయ స్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో.. అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సీఎం నీతీశ్ కుమార్ సోమవారం ఉదయం మీడియాతో అన్నారు. ఈ భేటీలో కులగణన నివేదికపై చర్చిస్తామన్నారు. ఓబీసీ కోటా పెంపు సహా ఇతరత్రా అంశాలపై సమాలోచనలు జరుపుతామన్నారు.

## వందలాది మందిని కాపాడిన 12ఏళ్ల బాలుడు..

కోల్‌కత్తా, అక్టోబర్ 2 : పశ్చిమ బెంగాల్లోని 12 ఏళ్ల బాలుడు వందలాది మంది ప్రాణాలను రక్షించాడు. డ్యామేజ్ అయిన రైల్వే ట్రాక్ ను గమనించిన అతను.. తన ఎర్రటి టీ-షర్టును జెండాగా ఉపయోగించి రైలు డ్రైవర్ను హెచ్చరించాడు. తద్వారా పెద్ద రైలు ప్రమాదాన్ని నివారించాడు. పశ్చిమ బెంగాల్లోని మాల్దాలోని రైల్వే యార్డు సమీపంలో సెప్టెంబర్ 28న ఈ ఘటన జరిగింది. ముర్సలీన్ షేక్ అనే బాలుడు యార్డ్లో పనిచేస్తున్న వలస కూలీ కొడుకు. ఘటన జరిగిన సమయంలో ముసలీన్ కొందరు కూలీలతో కలిసి యార్డులో ఉన్నాడు. అక్కడ యార్డుకు సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ కొంతభాగం దెబ్బతినడం, ఓ ప్యాసింజర్ రైలు వేగంగా రావడాన్ని ఆ బాలుడు గమనించాడు. వెంటనే ఆ కుర్రాడు తన ఎర్రటి టీ షర్టు తీసి ఎదురుగా వస్తున్న రైలు వైపు ఊపడం మొదలుపెట్టాడు. రైలు లోకోమోటివ్ పైలట్ సిగ్నల్ను గుర్తించి ఎమర్జెన్సీ బ్రేక్లు వేయడంతో ప్రమాదం తప్పింది. 'మాల్దాలోని 12 ఏళ్ల చిన్నారి తన ఎర్ర చొక్కాను ఊపి రైలు ఆగేలా చేశాడు. ఈ కారణంగా లోకో-పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి ప్యాసింజర్ రైలును ఆపేశాడు. భారీ వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ దెబ్బ తినడంతో చిన్నారి ఇలా చేశాడు' అని నార్త్-ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే ప్రతినిధి సబ్యసాచి తెలిపారు. 'ట్రాక్ల క్రింద వర్షానికి దెబ్బతిన్న భాగాన్ని చూసి, బాలుడు సరైన సమయంలో తెలివిగా వ్యవహరించాడు, అప్రమత్తమయ్యాడు' అని అధికారి జోడించారు. అనంతరం ఇంత గొప్ప పని చేసిన ఆ బాలుడిని అధికారులు ప్రశంసించారు. రైల్వే అధికారులు బాలుడికి ధైర్య ధృవీకరణ పత్రంతో సత్కరించారు. నగదు బహుమతిని కూడా అందించారు. స్థానిక పార్లమెంటు సభ్యుడు, డివిజనల్ రైలు మేనేజర్ బాలుడి ఇంటికి వెళ్లి మరీ అతన్ని అభినందించారు. ట్రాక్ దెబ్బతిన్న భాగాన్ని మరమ్మతులు చేసి, కార్యకలాపాలను తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

## మహా విషాదం..



నాందేడ్, అక్టోబర్ 2 : మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో విషాదం చోటుచేసుకుంది. థాణే ప్రభుత్వ ఆస్పత్రి దుర్ఘటన మరువక ముందే తాజాగా నాందేడ్లోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో దారుణం వెలుగుచూసింది. ఒకేరోజు 24 మంది మృత్యువాతపడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మృతుల్లో 12మంది నవజాత శిశువులు ఉండటం పెను విషాదం రేపుతోంది. ఆస్పత్రిలో ఔషధాలు, సిబ్బంది కొరత వల్లే ఈ దారుణం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఆగస్టులో థాణేలోని ఓ ప్రభుత్వాసుపత్రిలో ఒకేరోజు 18మంది రోగులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. తాజాగా గడిచిన 24గంటల వ్యవధిలో ఆస్పత్రిలో 24 మంది మృతిచెందగా.. వీరిలో 12మంది నవజాతా శిశువులు ఉన్నారు. మృతుల్లో ఆరుగురు మగ శిశువులు ఉండగా.. ఆరుగురు ఆడ శిశువులు ఉన్నట్టు ఆస్పత్రి డీన్ శంకర్రావు చవాన్ వెల్లడించారు. మిగతా 12 మంది పలు వ్యాధులు, పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. ఆస్పత్రిలో పలువురు సిబ్బందిని బదిలీ చేయడంతో రోగులకు సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నట్టు చెప్పారు. మరోవైపు, ఈ అంశంపై విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మూడు ఇంజిన్ల (భాజపా, ఏక్‌నాథ్ శిందే- శివసేన, ఎన్సీపీ- అజిత్ వర్గం) ప్రభుత్వమే ఈ మరణాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మరణాలపై ఆస్పత్రి వైద్యుడు డా.శ్యామ్రావు వకోడే స్పందించారు. ''ఒక్క వ్యవధిలో 12 మంది చిన్నారులు మృతి చెందారు. మరో 12 మంది వేర్వేరు కారణాలతో మరణించారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు వచ్చాయి. రోగుల కోసం కేటాయించిన బడ్జెట్ సర్దుబాటు కాలేదు'' అని ఆయన పేర్కొన్నారు.

### మళ్లీ అదే అజాగ్రత్త..! కఠిన చర్యలు తీసుకోండి: సుప్రియా సూలే

ఆస్పత్రిలో ఒకేరోజు 12మంది నవజాతా శిశువులతో పాటు 24 మంది మృతిచెందిన ఘటనను ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే తీవ్రంగా ఖండించారు. ఈ మరణాలు ఖచ్చితంగా యాదృచ్ఛికం కాదన్న ఆమె.. వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. గతంలో థానేలో ప్రదర్శించిన అజాగ్రత్తే ఈసారి కూడా కనిపిస్తోందని విమర్శించారు. ఒకరి తప్పుల్ని మరొకరు కప్పిపుచ్చుకొనేందుకు దాగుడు మూతలు ఆడుతున్నారంటూ ప్రభుత్వం తీరును ఆక్షేపించారు. మహారాష్ట్ర ప్రజల ప్రాణాలంటే అంత చులకనా? అని మండిపడ్డారు. ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో మందులు అందడంలేదని రోగులు వాపోతున్నారని చెప్పారు. ఈ ఘటనలో కఠిన చర్య తీసుకోవాలని సుప్రియా సూలే డిమాండ్ చేశారు. సంబంధిత మంత్రులతో రాజీనామా చేయించాలని, అలాగే, మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని సీఎం ఏక్నాథ్ శిందేను కోరారు.

### తీవ్ర దిగ్భ్రాంతికరం.. ఆదిత్య ఠాక్రే

ఈ ఘటనపై శివసేన (యూబీటీ) నేత, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 12మంది నవజాతా శిశువులు మృతిచెందడం చాలా తీవ్రమైన అంశమన్నారు. ఈ బాధాకరమైన సమయంలో బాధిత కుటుంబాలకు ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు ట్వీట్ చేశారు. సకాలంలో మందులు సరఫరా చేయకపోవడం వల్లే రోగులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని అర్థమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత ఏర్పడిందన్న ఆయన.. ముంబయిలోని పలు ప్రభుత్వ, మునిసిపల్ ఆసుపత్రుల్లో మందుల పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. దీని పర్యవసానాలను రాష్ట్ర వ్యాప్తంగా అమాయక ప్రజలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితికి వ్యతిరేకంగా తాము గళం విప్పామని.. ప్రభుత్వానికి లేఖలు సైతం రాసినట్టు చెప్పారు. కేఈఎం ఆస్పత్రి వ్యవహారంలో పాదయాత్ర చేసినా శిందే సర్కార్ మౌనం వహిస్తోందని విమర్శించారు.

## పాలకుల నిర్లక్ష్యంతోనే థానేలో చిన్నారుల మృత్యువాత

- బాలల హక్కుల సంక్షేమ సంఘం

మహారాష్ట్ర, థానేలోని ప్రభుత్వాసుపత్రిలో 24 మంది చిన్నారుల మృతి పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విచారం వ్యక్తంచేసింది. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా ఈ దుర్భర పరిస్థితి ఎందుకుందని బిహెచ్ఎస్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్లు ప్రశ్నించారు. ఈ ఘటన దరిమిలా పాలకులు ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకుంటారా, కాకమ్మ కబుర్లు చెప్తూ కాలం వెళ్ళ బుచ్చుతారా? అంటూ నిలదీశారు. చిన్న పిల్లల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఖండించారు. నాణ్యమైన విద్య, వైద్యం పొందడం ప్రజల హక్కు అని వాటిని అందించాల్సిన బాధ్యత పాలకులదని వారన్నారు. చిన్నారుల మృతికి మందుల కొరత కారణమని తెలుస్తోందని ఇది అత్యంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు సిగ్గు పడాల్సిన విషయమని వారన్నారు.

## వందే భారత్ రైలుకు తప్పిన పెనుప్రమాదం



జైపూర్: ఉదయపూర్ జైపూర్ మధ్య ప్రయాణిస్తున్న వందే భారత్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. రైలు పట్టాల వెంబడి ఇటుక సైజులో ఉన్న రాళ్లను గమనించిన లోకోపైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో రాళ్లు అమర్చి ఉన్న చోటుకు ముందే రైలు ఆగింది. రైల్వే సిబ్బంది ఈ రాళ్లను తొలగిస్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సోమవారం ఉదయం సుమారు 7.50 ప్రాంతంలో ఉదయపూర్ నుంచి జైపూర్ వెళ్తున్న వందే భారత్ రైలు లోకో పైలట్ చాలా దూరం నుంచే ప్రమాదాన్ని పసిగట్టారు. చిట్టోగఢ్ వద్ద గాంగ్రార్ సోనియానా స్టేషన్ల మధ్య పట్టాలపై రాళ్లు ఉండటాన్ని గమనించి వెంటనే ఎమర్జెన్సి బ్రేకులు వేయడంతో రైలు అక్కడి వరకు వెళ్లకుండానే ఆగింది. లోకోపైలట్ సహా కొంతమంది రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి ఆ రాళ్లను, జాయింట్ వద్ద ఉన్న రాడ్డును తొలగించారు. వాటితో పాటు పట్టాలను వదులు చేసే పరికరం ఉండటాన్ని గమనించి దాన్ని కూడా తొలగించారు. నిందితులెవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని రైల్వే అధికారులు చెబుతున్నారు. అనంతరం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణం యధాతథంగా కొన సాగింది. రైల్వే సిబ్బంది రాళ్లను తొలగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమవడంతో సంచలనంగా మారింది. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రైలు 435 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 6 గంటల 15 నిముషాల్లో చేరుకుంటుంది. గతంలో ఇదే దూరం ప్రయాణించడానికి కనీసం 7 గంటల సమయం పట్టేది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్య మున్న ఈ రైలును సెప్టెంబర్ 24న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

## పేద ప్రజలతో ఆడుకుంటున్నారు

- కులం పేరుతో దేశాన్ని విభజించే కుట్ర..
- మోడీ కీలక వ్యాఖ్యలు..

బోపాల్, అక్టోబర్ 2 : దేశంలో తొలిసారిగా బీహార్ రాష్ట్రం కులగణన చేపట్టింది. దానికి సంబంధించిన వివరాలను సోమవారం ప్రకటించింది. ఇదిలా ఉంటే మధ్యప్రదేశ్ ఎన్నికల్ ప్రచారంలో పాల్గొంటున్న ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు కులం పేరుతో దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తపరిచారు. అయితే నేరుగా ప్రతిపక్షాల పేర్లను, సర్వేరు ప్రస్తావించకుండా ప్రధాని గ్వాలియర్లో ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్షాలు అభివృద్ధిని మరిచాయని విమర్శించారు. పేద ప్రజలతో ఆడుకుంటున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్న సమయంలో పేదల భావోద్వేగాలతో ఆడుకున్నారని, ఇప్పుడు కూడా ఇదే ఆట ఆడుతున్నారని, కులం పేరుతో దేశాన్ని విభజించి, నేడు అదే పాపం చేస్తున్నారంటూ మండిపడ్డారు. అప్పుడు అవినీతికి పాల్పడితే, ఇప్పుడు అంతకన్నా ఎక్కువ అవినీతికి పాల్పడుతున్నారని గ్వాలియర్ లో ప్రధాని మోడీ ప్రతిపక్షాలను విమర్శించారు. కులాల వారీగా విభజన చేసే ఏ ప్రయత్నానైనా పాపంగా ఆయన అభివర్ణించారు. ప్రధాని నేరుగా ఏ పార్టీ పేరు తీసుకోకుండా విమర్శలు చేసినా, ఇది బీహార్లోని జేడీయూ ప్రభుత్వం, సీఎం నితీష్ కుమార్ టార్గెట్ గా చేస్తున్నవే అని అంతా భావిస్తున్నారు. మరోవైపు కులగణనను కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ సమర్థించారు. అధికారంలోకి వస్తే దేశం మొత్తం కులగణన చేస్తామని అన్నారు. 2024 ఎన్నికల ముందు కులగణన ప్రధానాంశంగా మారే అవకాశం ఉంది. ప్రతిపక్ష ఇండియా కూటమి కూడా ఇందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## దేశంలో కులగణన చాలా ముఖ్యం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 2 : దేశంలో తొలిసారిగా బీహార్ రాష్ట్రం కులాల వారీగా సర్వే చేసింది. కుల గణన ఫలితాలను ఈ రోజు వెల్లడించింది. నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం చేసిన ఈ పనిని కాంగ్రెస్ స్వాగతించింది. సామాజిక న్యాయం చేయడానికి, సామాజిక సాధికారత కోసం జాతీయ స్థాయిలో ఇలాంటి కసరత్తు చేయాలని కేంద్రాన్ని కోరింది. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీహార్ లో 84 శాతం మంది ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఉన్నట్లు తేల్చింది. వారి జనాభా ప్రకారం వారి వాటా ఉంటుందని కులగణన రుజువు చేసిందని ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని 90 మంది కార్యదర్శుల్లో కేవలం ముగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారని, భారత బడ్జెట్ లో కేవలం 5 శాతం మాత్రమే కేటాయించబడుతోందని, కాబట్టి దేశంలో కుల గణన చాలా ముఖ్యమని హిందీలో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం జనాభా గణన చేపట్టిందని అయితే దాని ఫలితాలను మోడీ ప్రభుత్వం వెల్లడించలేదని కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. మోడీ ప్రభుత్వం కులగణన చేపట్టకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ వర్గానికి హక్కు కల్పించేలా కుల గణణ చేపడతామని కాంగ్రెస్ వెల్లడించింది. ఈ రోజు బీహార్ ప్రభుత్వం కులగణన ఫలితాలను వెల్లడించింది. రాష్ట్ర జనాభాలో ఓబీసీ, ఈబీసీలు అత్యధికంగా 63 శాతం ఉన్నారని వెల్లడించింది. మొత్తం రాష్ట్ర జనాభా 13.07 కోట్లుగా ఉంది. అత్యంత వెనబడిన వర్గం 36 శాతంగా ఉంది, ఇతర వెనకబడిన తరగతులు 27.13 శాతం ఉన్నారు. బీహార్ లో యాదవ జనాభా ఏకంగా 14.7 శాతం ఉన్నట్లు తెలిపింది. 19.65 శాతం ఎస్సీలు ఉండగా, ఎస్టీలు 1.68 శాతం ఉన్నారు. అగ్ర కులాల వారు 15.52 శాతం ఉన్నారు.

## స్వర్ణ దేవాలయంలో రాహుల్ సేవ

(మొదటిపేజీ తరువాయి)



అమృత్సర్ చేరుకున్న రాహుల్ గాంధీ.. తలకు నీలం రంగు వస్త్రం కట్టుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల తర్వాత మందిరంలోని సిక్కుల అత్యున్నత స్థానం అకల్ టక్త్‌ను సందర్శించారు. ఆ తర్వాత భక్తులు ఉపయోగించిన గిన్నెలను కడిగే సేవా కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. నేడు ఉదయం జరిగే పల్కి సేవా కార్యక్రమంలోనూ రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ పర్యటన వివరాలను పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా వారింగ్ వెల్లడించారు.రాహుల్ గాంధీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేందుకు అమృత్సర్ సాహిబ్కు వస్తున్నారని... ఇది పూర్తిగా వ్యక్తిగత, ఆధ్యాత్మిక యాత్ర అని చెప్పారు. కాబట్టి రాహుల్ గాంధీ గోప్యతను మనం గౌరవించాలి. ఆయనను కలిసేందుకు పార్టీ కార్యకర్తలెవరూ వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు.

## 400 మీటర్ల హార్డిల్స్‌లో అదరగొట్టిన విత్య..
# పీటీ ఉష రికార్డు సమం

హాంగ్జౌ: చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ విత్య రామ్‌రాజ్ (25) అదరగొట్టింది. సోమవారం జరిగిన 400 మీటర్ల హార్డిల్స్ క్వాలిఫైడ్ రౌండ్స్‌లో 55.42 సెకన్లటైమింగ్‌తో రేసును పూర్తి చేసింది. దాంతో అత్యంత వేగంగా ఈ రేసు పూర్తి చేసిన భారత మహిళగా పీటీ ఉష రికార్డును సమం చేసింది. దాంతోపాటు ఈ ఆసియా క్రీడల్లో ఫైనల్స్‌కు విత్య రామ్‌రాజ్ అర్హత సాధించింది. మహిళల 400 మీటర్ల హార్డిల్స్లో అత్యంత వేగంగా పరుగెత్తిన భారత మహిళగా ఇప్పటి వరకు పీటీ ఉష పేరిట రికార్డు ఉంది. 1984లో జరిగిన ఒలింపిక్స్‌లో పీటీ ఉష 55.42 సెకన్ల టైమింగ్‌తో 400 మీటర్ల హార్డిల్స్ రేసు పూర్తి చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అప్పటి నుంచి దాదాపు 39 ఏళ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న ఈ రికార్డును ఇప్పుడు విత్య రామ్‌రాజ్ సమం చేసింది.




## మహిళల టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో కాంస్యం



హాంగ్జౌ: చైనాలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత్ పతకాల పండిస్తోంది. గతంలో కంటే ఈ ఏషియాడ్లో భారత క్రీడా కారులు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారు. దాంతో ఇప్పవరకు భారత్ ఖాతాలో ఈ ఏషియాడ్ పతకాల సంఖ్య 52కు చేరింది. అందులో 13 స్వర్ణాలు, 20 రజతాలు, 19 కాంస్యాలు ఉన్నాయి. తాజాగా మహిళల టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో సుతీర్థ ముఖర్జి, ఐహిక ముఖర్జిలతో కూడిన ఇండియన్ టీమ్ కాంస్య పతకం సాధించింది. ఆసియా క్రీడల చరిత్రలో మహిళల టీటీ డబుల్స్లో భారత్కు కాంస్య పతకం రావడం ఇదే తొలిసారి. సోమవారం ఉదయం జరిగిన సెమీఫైనల్లో ఉత్తర కొరియాకు చెందిన చా సుయోంగ్, పాక్ సుగ్యోంగ్ జోడి చేతిలో భారత్ పరాజయం పాలై కాంస్యంతో సరిపెట్టుకుంది.

# స్టీపుల్ చేజ్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు..

### మెన్స్ 3000 మీటర్స్‌లో అవినాష్‌కు గోల్డ్

హాంగ్జౌ: చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్కు పతకాల జోరు కొనసాగుతూనే ఉంది. సోమవారం 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ విభాగంలో భారత్కు మూడు పతకాలు దక్కాయి. మెన్స్ 3000 మీటర్స్ స్టీపుల్ చేజ్లో అవినాష్ సాబిల్ బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించాడు. ఎందుకంటే పురుషుల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ విభాగంలో బంగారు పతకం నెగ్గిన తొలి వ్యక్తిగా అవినాష్ రికార్డుల్లోకి ఎక్కాడు. అవినాష్ 8 నిమిషాల 19.50 సెకన్లలో రేసు పూర్తి చేసి 2018 ఆసియా క్రీడల్లో ఇరాన్కు చెందిన హుస్సేన్ కిహాని నమోదు చేసిన 8 నిమిషాల 22.79 సెకన్ల రికార్డును బద్దలు కొట్టాడు. కాగా, మహిళల 3000 మీటర్ల స్టీపుల్చేజ్ ఈవెంట్లో 13 ఏళ్ల క్రితం జరిగిన 2010 ఆసియా క్రీడల్లో సుధా సింగ్ గోల్ మెడల్ సాధించింది. ఆ తర్వాత ఈ విభాగంలో ఇదే తొలి గోల్డ్ మెడల్. ఇదిలావుంటే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్ ఈవెంట్లో బంగారు పతకం చేజారి పోయింది కానీ రజత, కాంస్య పతకాలు భారత్కే దక్కాయి. బహ్రెయిన్‌కు చెందిన విన్ఫ్రెడ్ యావి 9 నిమిషాల 18.28 సెకన్లలో రేసును పూర్తి చేసి గోల్ మెడల్ ఎగరేసుకు పోగా, భారత్‌కు చెందిన పారుల్ చౌదరి 9 నిమిషాల 27.63 సెకన్ల టైమింగ్‌తో రజతం, ప్రీతి 9 నిమిషాల 43.22 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం దక్కించుకున్నారు.











## హాకీ సెమీ ఫైనల్స్‌కి భారత పురుషుల జట్టు..

### ఆఖరి లీగ్‌లో 12-0 తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

హాంగ్జౌ: చైనా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతున్నది. పూల్-ఎ లో జరిగిన అన్ని లీగ్ మ్యాచ్లలో భారత్ భారీ గోల్స్ తేడాతో ఘన విజయాలు నమోదు చేసింది. సోమవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్లో కూడా బంగ్లాదేశ్‌పై 12-0 తేడాతో భారత్ ఏకపక్ష విజయం సాధించింది. దాంతో పూల్-ఎ నుంచి టేబుల్ టాపర్గా భారత హాకీ జట్టు సెమీఫైనల్స్‌లో ప్రవేశించింది. సెమీస్లో గెలిస్తే భారత్కు రజత పతకం ఖాయం కానుంది. ఫైనల్లోనూ విజయం సాధిస్తే హాకీ గోల్ మెడల్ భారత్ సొంతం కానుంది. కాగా, పూల్-ఎలో ఇప్పటి వరకు జరిగిన ఐదు లీగ్ మ్యాచ్లలో భారత్ ఏకంగా 58 గోల్స్ సాధించింది.

## ఆసియా క్రీడల్లో మెరిసిన అన్సీ సోజాన్..
## మహిళల లాంగ్ జంప్‌లో రజతం



హాంగ్జౌ: ఆసియా క్రీడల్లో మరో పతకం భారత్ ఖాతాలో చేరింది. మహిళల లాంగ్ జంప్ విభాగం ఫైనల్లో భారత అథ్లెట్ అన్సీ సింగ్ 6.63 మీటర్ల దూరం లంఘించడం ద్వారా రెండో స్థానంలో నిలిచి రజత పతకం నెగ్గింది. ఈ విభాగంలో బంగారు పతకం గెలుచుకున్న చైనా అథ్లెట్ క్సియాంగ్ షికి కంటే కేవలం 0.10 మీటర్లు మాత్రమే అన్సీ వెనుకబడింది. క్సియాంగ్ 6.73 మీటర్ల దూరం దునికి అగ్ర స్థానం దక్కించుకుంది. ఇక ఇదే ఈవెంట్లో పోటీ పడిన భారత మరో అథ్లెట్ సింగ్ శైలి 6.48 మీటర్ల దూరం దునికి ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. ఆమె తన కెరీర్ బెస్ట్ కంటే కూడా తక్కువ దూరం లంఘించి నిరాశపర్చింది. కాగా, ఇవాళ భారత్ ఖాతాలో పతకాలు భారీగానే చేరాయి. స్టీపుల్ చేజ్లో ఒక గోల్డ్, ఒక రజతం, ఒక కాంస్యం, హెప్టాథ్లాన్లో కాంస్యం, 4స400 మీటర్స్ రిలేలో కాంస్యం, లాంగ్ జంప్లో రజతం దక్కాయి. మొత్తం పతకాల సంఖ్య 50 దాటింది. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉంది.

మనం సినిమా manamcinema

# తలైవా 170లో వెంకీ భామ..

తలైవా 170 తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి తలైవా 170. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ కీలక పాత్రలో నటిస్తోంది. టీంలోకి ఆమెకు స్వాగతం పలుకుతున్నట్టు తెలియ జేస్తూ ఇప్పటికే ఓ అప్డేట్ అందించారు మేకర్స్. దుషారా విజయన్ ఇందులో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టారు. మేకర్స్ తాజాగా ఈ మూవీలో నటించే మరో భామకు సంబంధించిన వార్త అందించారు. వెంకటేశ్ టైటిల్ రోల్లో నటించిన గురు ఫేం రితికా సింగ్ ఈ చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. రితికా సింగ్‌ను టీంలోకి స్వాగతం పలుకుతూ లైకా ప్రొడక్షన్స్ టీం రిలీజ్ చేసిన తాజా అప్డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా 170 2024లో థియేటర్లలో సందడి చేయనుంది.

ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమి తాబ్ బచ్చన్, మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్, కోలీవుడ్ బ్యూటీ మంజు వారియర్ కీ రోల్స్‌లో నటించబోతున్నారని వార్తలు వస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ మరి సూపర్ స్టార్ రజినీకాంత్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐశ్వర్య రజినీ కాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తున్నాడు తలైవా. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ మరోవైపు తలైవా 171కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించ బోతున్నాడు.




# బాలయ్యకి జోడీగా మీనాక్షి చౌదరి ?

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం షూటింగ్ డిసెంబర్‌లో ప్రారంభం కానుందని టాక్ నడుస్తోంది. ఐతే, ఈ సినిమాలో నటించే హీరోయిన్‌పై తాజాగా ఓ రూమర్ వినిపిస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి ని బాలయ్యకి జోడీగా సెలెక్ట్ చేశారని.. ఆమె పాత్రకు కథలో ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తోంది. ఏది ఏమైనా బాలయ్య బాబు - మీనాక్షి చౌదరి కాంబినేషన్ అంటే అదిరిపోతుంది. ఇక ఈ సినిమాలోని యాక్షన్ విజువల్స్ వండర్ ఫుల్‌గా ఉంటాయట. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందట. కాగా ఈ సినిమాలో బాబీ బాలయ్య ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. అన్నట్టు ఈ సినిమా బాలయ్య టైపు ఫక్తు యాక్షన్ డ్రామా కాదు అని.. ఇదొక ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌తో సాగే ఎమోషనల్ డ్రామా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి. కాగా ఈ సినిమాలో పాలిటిక్స్ నేపథ్యంలో కూడా ఓ ఫ్లాష్‌బ్యాక్ ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో కూడా బాలయ్య డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు. ఏది ఏమైనా ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.





## శివ కార్తికేయన్ అయాలాన్ టీజర్‌కి డేట్ ఫిక్స్!

కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం అయాలాన్ 2024 సంక్రాంతికి విడుదల కానుంది. ఈ చిత్రానికి కె.ఎస్. రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ ఇందులో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి సంబందించిన బిగ్ అప్డేట్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంబందించిన టీజర్ రిలీజ్‌పై మేకర్స్ సరికొత్త ప్రకటన చేశారు. ఈ చిత్రం టీజర్ అక్టోబర్ 6, 2023 న రిలీజ్ కానుంది. అయితే ఇదే విషయాన్ని వెల్లడించడానికి ఒక ఆసక్తికరమైన ఫోటోను షేర్ చేశారు హీరో శివ కార్తికేయన్. అయాలాన్‌తో శివ కార్తికేయన్, ఏ.ఆర్. రెహమాన్‌లు ఫోటోలో కనిపిస్తున్నారు. 4,500 కి పైగా విఎఫ్ఎక్స్ షాట్లను కలిగి ఉన్న మొదటి పూర్తి లైవ్ యాక్షన్ చిత్రం అయాలాన్. ఈ భారీ చిత్రాన్ని మేకర్స్ ఎలా తెరకెక్కించారు అని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భాను ప్రియ, యోగి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఓఒఖ స్టూడియోస్‌పై కోటపాడి జె రాజేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.